18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 2 డిసెంబర్ 2024 | పేజీలు 9

## కపిలేశ్వరాలయంలో ఘనంగా ముగిసిన హెూమ మహెూత్సవాలు



8లో

## జనం మెచ్చిన లీడర్.. యువనాయకుడు నెలవల రాజేష్



- అన్నా.. అంటే చాలు అక్కున చేర్చుకుంటాడు
- కష్టమొచ్చిందంటే ఆ ఇంటి తలుపు తడతారు.
- కొండంత భరోసాతో, కూటమి కార్యకర్తలకు సాయం చేసి తిరిగి వెళతారు
- ఆదరించడంలో తండ్రీ కొడుకులు .. ఇద్దరూ ఇద్దరే
- నియోజకవర్గ ప్రజల ప్రతి ఇంటికీ ఆయన బంధువే
- తండ్రికి తగ్గ తనయుడు తిరుగులేని నాయకుడు
- యువత గుండెల్లో గూడు కట్టుకుంటున్న నేత...
- ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ గెలుపులో కీలకంగా పనిచేసిన నేత
- పార్టీకి అండగా ఉంటూ అభివృద్ధి చేయడంలో యువతలో చైతన్యం
- పార్టీలకతీతంగా ప్రజాసేవ

**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** రాజకీయాల్లో మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజక వర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం వారసుడిగా, ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్న గా తెలుగుదేశం పార్టీ యువ నాయకులుగా నెలవల రాజేష్ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక ముద్ర వేశారు. ప్రజలు మెచ్చిన నాయకుడిగా, డైనమిక్ లీడర్‌గా అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. చూడటానికి సామాన్యుడిగా కనిపిస్తారు. కానీ విద్యావంతుడు. చుట్టూ ఉన్న ప్రజలం దరినీ తనవాళ్లుగా భావిస్తాడు. ఎవరికి ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ భరోసా ఇస్తాడు. కోపం అనేది చాలా అరుదు. ఎప్పుడు నవ్వుతూ, ఓర్పుగా ప్రజల్లో ఒకడిగా కలిసి మెలిసి జీవిస్తాడు. అదేంటంటే అదే నాకు ఇష్టం అంటారు. అందు కేనేమో నియోజ కవర్గ ప్రజల మనసులో అభిమానాన్ని చాటుకుంటున్నారు. నేటి రాజకీయాల్లో అరుదైన వ్యక్తి.. ఆయనకి తోడు అలాంటి భావాలున్న మరో శక్తి ఆయన ఆయన తండ్రి.. నలుగు రికి సాయం చేయడంలో ఇద్దరూ ఇద్దరే... సూళ్లూరుపేట జకవర్గంలోని ప్రతి కుటుం బంలో వారు సభ్యులే.. ఎవరికి ఎలాంటి సమస్య ఉన్నా సరే.. ఆ గడపకు వెళ్తే చాలు.. సమస్య తీరినట్టే.. అంత నమ్మకం ప్రజలకు వారిపై. సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం కుమారుడు తెలుగు దేశం పార్టీ యువ కెరటం నెలవల రాజేష్ వారిపై" నేటి దినపత్రిక సూర్య అందిస్తున్న ప్రత్యేక కథనం...!"

తెలుగుదేశం పార్టీ వికాసానికి యువ 'కిషోరం' అయ్యాడు ఆ నేత.. చిన్ననాటి నుండే తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ కోసం కార్యకర్తల కోసం ప్రజాసేవ, క్రియాశీల రాజకీయాల్లో చురుగ్గా పాల్గొని ప్రస్తుతం తెలుగుదేశంపార్టీ యువ కెరటంలా దూసుకుపోతున్నారు. మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం తనయుడు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్న తెలుగుదేశంపార్టీ యువనాయకులు నెలవల రాజేష్. ప్రస్తుతం ఈయన టీడీపీలో యువ నాయకులుగా

మిగతా 8లో

## కల్తీ విశ్వరూపం!

- ఫాస్ట్‌పుడ్.. హెూటళ్లలోనూ ఆయిల్ పునర్వినియోగం
- ఉమ్మడి జిల్లాలో నామమాత్రంగా తనిఖీలు..
- అరకొరగా కేసుల నమోదు
- ఆహార ప్రమాణాల పరిరక్షణ శాఖలో వేధిస్తున్న ఉద్యోగుల కొరత
- ప్రజారోగ్యంతో చెలగాట మాడుతున్న అక్రమార్కులు



**వి.కోట, మేజర్‌న్యూస్:** ఇందు గలదు.. అందు లేదన్న సందేహం వలదు.. అన్న చందంగా నేడు చాలా ఆహార పదార్థాల్లో కల్తీ, నకిలీలతో ప్రజారోగ్యం దెబ్బ తింటోంది. బ్రాండెడ్‌లను పోలిన విధంగా నకిలీలను తయారు చేస్తున్నారు. కల్తీ వస్తువులతో చేసిన ఆహార పదార్థాలు, తినుబండారాలను అంటగడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ధనార్జనే ధ్యేయంగా అక్రమార్కులు కల్తీ వస్తువులను మార్కెట్లో నింపేస్తున్నారు. ఆహార కల్తీని, నకిలీల తయారీని అరికట్టాల్సిన ఆహార ప్రమాణాల పరిరక్షణ శాఖలో సిబ్బంది కొరత కూడా కల్తీ కేటుగాళ్లకు కలిసి వస్తోంది. చిత్తూరు జిల్లా వి.కోట మండలంలో ఆహార పదార్థాల కల్తీ రోజురోజుకూ పెచ్చు మీరుతోంది. అక్రమార్కులు ఉప్పు, పప్పులు, బియ్యం, గోధుమలు, నూనెలు ఇలా అన్నీ కల్తీ చేస్తున్నారు. ఆహార పరిరక్షణ శాఖ సిబ్బంది కొరతతో కల్తీ సరుకులకు అడ్డుకట్టే లేకుండా పోతోంది. ప్రధానంగా వంట నూనెలు, పాలు, పెరుగు, నెయ్యి, అల్లంవెల్లుల్లి పేస్టు, మసాలాలు, టీ పొడర్, ఐస్ క్రీంలను కల్తీచేసి అమ్ముతున్నారు. హెూటళ్లు, స్ట్రీట్‌పుడ్ తయారీకి ఉపయోగించే నూనెలు,



పిండి, మసాలాలు తదితరాలు చాలా మట్టుకు కల్తీవే. తక్కువ ఖర్చుతో ఎక్కువ

మిగతా 2లో

## రంగినేనికే శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్

### చెంచయ్యను నియమిస్తూ వారంలో ఉత్తర్వులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ప్రధాన దేవాలయాలల్లో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఒకటి. ఈ ఆలయ పాలక మండలి కోసం తీవ్రమైన పోటీ ఉంది. దానికితోడు



కూటమి ప్రభుత్వం కావడంతో చైర్మన్ గిరి కోసం రాష్ట్ర స్థాయిలో ఒత్తిడి కూడా పెరిగింది. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీకి చెందిన సీనియర్ నాయకులు. శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడును ముక్కంటి చైర్మన్‌గా దాదాపు ఖరారు చేసినట్లు తెలిసింది. ఆ మేరకు వారం రోజుల్లో ఆయన నియామకపు ఉత్తర్వులుఇక్కడి ఆలయానికి రానున్నట్లు సమాచారం. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అండదండలతో పాటు టీడీపీలోని ముఖ్య నాయకులు, బీజేపీ, జనసేన పార్టీలోని ముఖ్యులు కూడా చెంచయ్యకు అనుకూలంగా మద్దతు తెలిపినట్లు చెబుతున్నారు. దీంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా చెంచయ్య నియామకానికి పచ్చజెండా ఊపినట్లు తెలిసింది. 30ఏళ్లకుపైగా చెంచయ్య నాయుడు కుటుంబం తెలుగుదేశంలోనే ఉంటూ పార్టీ కోసం పనిచేస్తున్నారు. శ్రీకాళహస్తి మండలంలోని మన్నవరం పంచాయతీలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా మెజారిటీ టీడీపీ వైపే ఉండేది. ఒక్క ఈ పంచాయతీలోనే కాదు చుట్టు పక్కల పంచాయతీలలోనూ ఇదే పరిస్థితి దీనిని బట్టి ఈ ప్రాంతంలో ఆ కుటుంబం పట్టు ఏలాందో చెప్పకనే తెలుస్తోంది. తొలి నుంచి బొజ్జల కుటుంబానికి ఈ కుటుంబం వీరవిధేయులుగా ఉంటూ వస్తున్నారు. మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డితో అత్యంత సన్నిహితంగా ఉంటూ తర్వాత ఆయన వారసుడు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ కోసం శ్రమిస్తూ వస్తున్నారు. ఈ పరిస్థితుల్లో గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో ఎన్నో

మిగతా 2లో

## ఫెంగల్ తుఫాన్ ప్రభావం వలన ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోరకు డైల్ 112/80999 99977 నెంబర్లుకు సమాచారం ఇచ్చి సహాయం పొందాలని పోలీసుల విజ్ఞప్తి**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

జిల్లా ఎస్పీ యల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు డ్యాంలు, వంకలు, వాగులు వద్ద ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ప్రమాదపు హెచ్చరిక సూచిక బోర్డులను ఏర్పాటు చేసి చర్యలు తీసుకు న్నారు, రహదారులపై భారీ వృక్షాలు నేలకొరిగి ట్రాఫిక్ అంతరాయం కలిగినచోట వెంటనే వృక్షాలను తొలగించి ట్రాఫిక్ క్రమ బద్రీకరణ చేస్తున్నారు. అలాగే గండిపడిన చెరువులకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేసి ప్రమాదం చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఫెంగల్ తుఫాన్ ప్రభావం తో తిరుపతి జిల్లాలో ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున జిల్లా పోలీసు యంత్రాంగం అప్ర



మత్తంగా ఉందని, జిల్లా వ్యాప్తంగా వంకలు, వాగులు, వద్ద ముంపు గురైన ప్రాంతాలలో పోలీసులు పహారా కాస్తునారని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని తాజా సమాచారం తెలుసుకుని అవసరమైనప్పుడే బయట ప్రయాణం చేయాలని, ప్రజలు కూడా అప్రమత్తంగాఉంటూ పోలీసుల సూచనలను పాటిస్తూ సురక్షితంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో సహాయంకు డైల్ 112/ 80999 99977 నెంబర్లుకు

మిగతా 2లో

## ఫెంగల్ తుఫాన్ ప్రభావం వలన ప్రజలు అప్రమత్తంగా ఉండండి

(మొదటిపేజీ తరువాయి)

సమాచారం ఇస్తే పోలీస్ వారు తక్షణ సహాయకచర్యలు అందిస్తారని జిల్లా ఎస్పీ శ్రీ యల్. సుబ్బరాయుడు ప్రజలకు సూచించారు.

**జిల్లా ప్రజలకు పోలీసువారి సూచనలు...**

రైల్వే అండర్ బ్రిడ్జిల క్రింద నీళ్ళు ఎక్కువగా ఉన్నప్పుడు ఆ మార్గంలో వెళ్ళకూడదు, వేరే మార్గాలలో వెళ్ళండి. పాత భవనాలలో ఉండేవాళ్లు వాటిని ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచన. కృంగే స్వభావం ఉన్న నేల, ప్రదేశంలో ఆవాసాలు ఉన్నవారు.. కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాలలో నివసించేవారు కూడా అక్కడి నుంచి వెళ్లిపోవాలని సూచించారు. తుపాన్లు వచ్చే సమయంలో మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని చెప్పారు. వాతావరణ శాఖ హెచ్చరికలు అనుసరించడం వల్ల చాలా వరకు ప్రమాదాలు తప్పుతాయన్నారు.

**ఈ పనులు అస్సలు చేయొద్దు...** వరద నీళ్లలోకి వెళ్లొద్దు. ముఖ్యంగా ప్రవహించే నీళ్లకు పిల్లలను దూరంగా ఉంచండి. వరద నీటిలో నడవకండి లేదా డ్రైవ్ చేయకండి. రెండు అడుగుల లోతున్న వరద నీటి ప్రవాహానికి పెద్ద కార్లు కూడా కొట్టుకుపోతాయి. వరదల సమయంలో, విద్యుత్తు అంతరాయాలకు అవకాశం ఉంటుంది. కాబట్టి లిఫ్ట్‌కు బదులు మెట్లను ఉపయోగించండి. సుదీర్ఘ విద్యుత్ అంతరాయాలు ఏర్పడినా, చుట్టూ నీళ్లు వచ్చేసినా లిఫ్ట్‌లలో చిక్కుకుని బయటకు రాలేని పరిస్థితి ఏర్పడొచ్చు. మీరు తడిగా లేదా నీళ్లలో నిలబడి ఉంటే విద్యుత్ పరికరాలను తాకవద్దు. మురుగు కాలువలు, కల్వర్టులు మొదలైన వాటికి దగ్గరగా వెళ్లవద్దు. సోషల్ మీడియాలో వచ్చే వార్తలను వెంటనే నమ్మేయవద్దు, వాటిని నిర్ధరించుకున్న తర్వాతే ఏం చేయాలో నిర్ణయించుకోండి.

## తిరుపతి నుంచి ముంబైకి ఇండిగో విమాన సర్వీస్

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** తిరుపతి నుంచి ముంబైకి నేరుగా ఇండిగో విమాన సర్వీసులను ప్రారంభిస్తు తిరుపతి ఏవియేషన్‌లో కొత్త అధ్యాయానికి శ్రీకరం చుట్టింది. భారతదేశ ఆర్థిక రాజధానిని లార్డ్ వేంకటేశ్వరుని నివాస నగరంతో కలుపుతూ ముంబై నుండి 05:30 గంటలకు బయలుదేరి 07:15 గంటలకు తిరుపతికి చేరుకుంటుంది. తరువాత విమానం తిరుపతి నుండి 07:45 గంటలకు ముంబైకి బయలు దేరుతుంది. ఈ విమానం వారానికి 7 రోజులు ఉదయం సెక్టార్‌లో నడుస్తుంది అని శ్రీనివాస రావు మన్నె, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్, తిరుపతిఎయిర్‌పోర్ట్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ డైరెక్ట్ ఫ్లైట్ ప్రారంభంతో, తిరుపతిలో విమానయానం వృద్ధికి గుర్తుగా తిరుపతి మరొక మెట్రో నగరానికి విజయవంతంగా కనెక్ట్ చేయబడింది. అని తెలిపారు.




## చిట్టత్తూరు కంచనపల్లి కాజ్‌వేని
# ఐలెవెల్ బ్రిడ్జిగా చెయ్యాలి

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం చిట్టత్తూరు పంచాయతీ కంచనపల్లి



కాజువేను శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి పరిశీలించారు. వారు మాట్లాడుతూ కంచనపల్లి కాజ్వే తీవ్ర ఉధృతంగా ప్రవహిస్తున్న సందర్భంగా కాజు వే సందర్శించి దశాబ్దాలు కాలంగా వర్షం పడితే ఆ మార్గం గుండా వెళ్లే సుమారు 20 గ్రామాలకు మార్గం లేకుండా జరుగుతున్నది ఈ 20 గ్రామాల ప్రజలు ఏదైనా అత్యవసర సమయాలలో హాస్పిటల్స్ ఇతర కార్యక్రమాలకు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఇటువంటి సమస్యను ప్రభుత్వం గుర్తించి వెంటనే చర్యలు చేపట్టి. ఐ లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ నాయకులు నాని, కరీముల్లా, మునిరాజా, వేలు. శ్రీకాళహస్తి మండల నాయకులు ధన కుమార్, నవీన్, శశి కుమార్, ధనుష్ తొట్టంబేడు మండల నాయకులు ఉదయ్, రవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కపిలతీర్థం కనువిందు

తిరుపతిలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల కొండల నుంచి నీరు ఉధృతంగా ప్రవహిస్తూ కపిల తీర్థంకు చేరుకుంటున్నాయి. దీంతో జలపాతం కపిలతీర్థంలోకి వస్తుండడం భక్తులను కనువిందు చేస్తోంది.

# కల్తీ విశ్వరూపం!

(మొదటిపేజీ తరువాయి)

లాభం పొందేందుకు చిరు వ్యాపారులు కల్తీ సరుకులను విరివిగా వాడుతుంటారు. స్థానికంగా ప్యాక్ చేసి అమ్మే కొన్ని వస్తువులు,పదార్థాలు ఎక్కడ, ఎవరు,ఎప్పుడు తయారు చేస్తున్నారో కూడా తెలియడం లేదు.కానీ మార్కెట్‌లో మాత్రం యథేచ్ఛగా అమ్మకాలు సాగిస్తున్నారు. వినియోగదారులెవరైనా ఫిర్యాదు చేస్తే తనిఖీ చేసి నమూనాలను టెస్ట్ కోసం ల్యాబ్‌కు పంపి చేతులు దులుపుకుంటున్నారు తప్ప ఆ తర్వాత ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదు.ఈ మధ్య కాలంలో ప్రజలు బయట హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, టిఫిన్ సెంటర్లలో తినేందుకు మక్కువ చూపుతుండడంతో ఇదే అదనుగా కొందరు వ్యాపారులు టేస్ట్‌గా చేస్తే చాలు.. వాడే వస్తువులు ఏవైతే నేం? అనే ధోరణితో కల్తీ వస్తువులను వాడుతు న్నారు. చిన్నచిన్న హోటళ్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. దాబాలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు,బిర్యానీ పాయింట్లు,తోపుడు బండ్లపై తినుబండారాలు, మిక్చర్ పాయింట్లు తదితర చోట్ల కల్తీ వస్తువులతో ఆహార పదార్థాలు తయారు చేస్తూ ప్రజారోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. ప్రధానంగా దాబా హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో నాసిరకం/కల్తీ వస్తువులు ఎక్కువగా వినియోగిస్తున్నారు. వీటిని అరికట్టాల్సిన అధికారులు తనిఖీలు చేయడం లేదు. తనిఖీలు చేసినా తీసుకునే చర్యలు శూన్యమే!

**వాడిన నూనెలే మళ్లీ వాడకం...** హోటళ్లు మొదలు స్ట్రీట్‌ఫుడ్ తయారీదారుల వరకూ ఒకసారి వాడిన నూనెను తిరిగి వాడకూడదనే నిబంధనలున్నా రోజుల తరబడి ఇంకిపోయేదాకా అవే నూనెలు వాడుతున్నారు.అడుగున మడ్డి కట్టిన నూనెలోనే వేయించడం, కూరలు, చెట్నీ, సాంబార్లకు వాడుతున్నారు. పాల ఉత్పత్తులు,బ్రెడ్ వంటి వస్తువులు వారం రోజులు కూడా నిల్వ ఉండవు. తయారైన రోజు నుంచి వారంలోపే వాడేయాలి. అలాంటిది కొన్ని నాన్ బ్రాండెడ్ వస్తువులపై తయారీ తేదీ వేయకుండానే విక్రయిస్తున్నారు. బేకరీల్లో పఫ్‌లు, బిస్కెట్లు,స్వీట్లు నాణ్యతలేనివి అమ్ముతున్నారు.

**బ్రాండెడ్ పేర్లతో నకిలీ వస్తువుల తయారీ...** బ్రాండెడ్ పేర్లతో కల్తీ/నకిలీ వస్తువులను తయారీ చేసి అమ్ముతున్నారు. కొద్దితేడాను పాటిస్తూ బ్రాండ్ల పేర్లను పోలి ఉండేలా ఒక అక్షరాన్ని చేర్చి మార్కెట్లో విక్రయిస్తున్నారు. రద్దీ ప్రాంతాలైన బస్టాండ్‌లు, మారుమూల ప్రాంతాల్లో వీటిని విక్రయిస్తూ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. నకిలీ ఆహార పదార్థాల తయారీపైనా కల్తీ నియంత్రణ అధికారులు దృష్టిపెట్టాల్సి ఉంది. వంటనూనె, బిస్కెట్లు,మినరల్ వాటర్ బాటిళ్లు, చిప్స్,కుర్కురే లాంటి వస్తువుల నకిలీలను బ్రాండెడ్ ప్యాక్ పోలి ఉండే లా డిజైన్ చేస్తూ ప్రజలను మోసగిస్తున్నారు. నాసిరకం తినుబండారా లతో పిల్లల అనారోగ్యానికి గురవుతున్నారు. నకిలీ వస్తువుల అమ్మ కాల్లో దుకాణదారులకు మార్జిన్ ఎక్కువ ఉండటంతో వాటినే అంట గడుతున్నారు. లాభమే లక్ష్యంగా ప్రజారోగ్యాన్ని పాడుచేస్తున్నారు.

**ఆహార భద్రత అధికారుల పర్యవేక్షణ కరువు...** జిల్లాలో కల్తీ ఆహారం రాజ్యమేలుతోంది. నిల్వ ఉంచిన ఆహారాలను విక్రయిస్తూ ప్రజా రోగ్యంపై దెబ్బతీస్తున్న విక్రయదారులపై అధికారులు చర్యలు శూన్యం అనిపిస్తుంది. కల్తీ ఆహారాలు విక్రయం జరగకుండా తీసుకోవాల్సిన అధికారులే ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తుంటే కల్తీ రాకెట్లు రెచ్చిపోతు న్నారు. ఆహార భద్రత అధికారులు ఒక్కొక్కరు వారి పరిధిలో నిర్ణీత సంఖ్యలో ప్రజలు ఉపయోగించే నిత్యవసరాల్లో వాటి నాణ్యత ప్రమాణాలను తెలుసుకునేందుకు నమూనాలను సేకరించాలి. సేక రించిన నమూనాలను ల్యాబ్‌లకు పంపించి వచ్చిన ఫలితాలు ఆధారం గా విక్రయదారులపై చర్యలు తీసుకోవాలి. అయితే ఈ తీరు ఆచరణ లో మాత్రం శూన్యం అనిపిస్తుంది. పర్యవేక్షించాల్సిన అధికారులే పట్టించుకోకుండా ఉంటూ తూతూమంత్రపు దాడులతో మమ అనిపిస్తున్నారు. ప్రతి మండలానికి ఒక ఆహార భద్రత అధికారి ఉండి పర్యవేక్షణ చేయాల్సి ఉండగా ఉమ్మడి జిల్లాలో మాత్రం సిబ్బంది కొరతతో ఆహార భద్రత అధికారులు గగ్గోలు పెడుతున్నారు. వి.కోట మండలంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు కనీసం కన్నెత్తి కూడా చూడడం లేదు వెంటనే జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఆదేశాలు జారీచేయాలని వి.కోట మండల ప్రజలు కోరుతున్నారు.

## రంగినేనికే శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్

(మొదటిపేజీ తరువాయి)

సమస్యలను ఎదుర్కొన్నారు. మన్నవరంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఈ కుటుంబం పట్టు లేకుండా చేయడానికి ఎన్నో కుట్రలు చేశారు. ఆ కుట్రలో భాగంగా పలు కేసులను అక్రమంగా పెట్టించారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలోనూ, సర్పంచ్ ఎన్నికల సమయంలోనూ అక్రమంగా మద్యం సీసాలు ఉంచి అక్రమ మద్యం నిల్వచేశారనే ఆరోపణలతో తప్పుడు కేసులు పెట్టారు. ఆ కేసులకు బయటపడి వెనుకకు తిరిగి చూడలేదు. తమ క్యాడర్‌కు ధైర్యం చెబుతూ ఎక్కడా తమ పట్టు సడలకుండా ప్రతిఘటిస్తూ కేసులు పెట్టించుకుంటూ ముందుకు సాగారు. అధినేత నారా చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా చేసిన ఆందోళనలో అరెస్టు చేసిన పోలీసులు టూటౌన్ స్టేషన్ లో తిరుగుబాటు చేశారని ఎనిమిది మందిపై అక్రమ కేసులు బనా యించారు. వారిలో చెంచయ్య నాయుడు కూడా ఒకరు. ఇలా ఆయనపైన గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో 16కేసులు రంగినేనిపై నమోదయ్యాయి. ఇన్ని కేసులు నమోదు చేసినా పార్టీ పోరుబాటలో ముందు వరుసలో నిలబడ్డారు. ఇదిలా ఉంటే శ్రీకాళ హస్తి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించి రైతుల అభివృద్ధికి బాటలు వేశా రు. ఐదేళ్ల ఆయన పదవీ కాలంలో అవినీతికి తావులేకుండా నీతినిజాయితీగా మార్కెట్ కమిటీని అన్నివిధాల అభివృద్ధి పరచి అందరి మన్ననలు పొందారు. ముళ్లపొదలతో నిండిన మార్కెట్ కమిటీ అవరణలో గోదా ములు నిర్మించారు. అంతేకాకుండా షాపింగ్ కాంప్లెక్సలను నిర్మించి అభివృద్ధికి కృషి చేశారు. ఈ నేపథ్యంలో టీడీపీ అధిష్టానం కూడా స్థానికంగా సూచించిన మేరకు కాకుండా వారిపరిధిలో చెంచయ్య నాయుడు పరిస్థితిపై సమీక్షించారు. వివాదరహితుడిగా, నిజాయితీపరునిగా పేరున్న చెంచయ్య నాయుడుకు ముక్కంటి చైర్మన్ గిరి ఇచ్చేందు కు అధినేత చంద్రబాబు నాయుడు కూడా సుముఖత వ్యక్తం చేశారు. ఆ మేరకు కూటమిలో పోటీ, ఒత్తిడి ఉన్నా అధినాయ కుడి ఆదేశాలతో చెంచయ్య నియామకానికి అడ్డంకులు తొలగిపోయాయి. మరో వారం రోజుల్లో నియామకపు ఉత్తర్వులు శ్రీకాళహస్తి ఆలయానికి రానున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అన్ని వర్గాల, కూటమి పార్టీల మద్దతుతో త్వరలో ముక్కంటి పాలకమండలి పగ్గాలు చెంచయ్య నాయుడు చేపడుతుం డడం పట్ల తెలుగుదేశం, బీజేపీ, జనసేన నాయకులు, నియోజకవర్గ ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ముంబై నుంచి తిరుపతికి నేరుగా విమాన సర్వీసులు ప్రారంభం

### ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ముంబై నుండి తిరుపతికి నేరుగా విమాన సేవలు ప్రారంభించాలని గతంలో ఎన్నోసార్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుని కోరగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అభ్యర్థనకు మేరకు ఇండిగో 6ఈ 533 అనే తొలి విమాన సర్వీసు ఈ రోజు ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే సుధీర్ రెడ్డి ముంబై-తిరుపతి నేరుగా విమాన సేవలు ప్రారంభించవలసిన అవసరాన్ని పలుమార్లు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పట్టుబట్టి విమాన సర్వీసులు ప్రారంభించడానికి ఇంతగానో కృషి చేశారు అనుకున్నది సాధించారు. తన అభ్యర్థన మేరకు ముంబైకి విమాన సర్వీసులు ప్రారంభించినందుకు ఎమ్మెల్యే కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సుధీర్ రెడ్డి ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కేవలం ఐదు నెలల కాలంలోనే వారి అభ్యర్థనల మేరకు గతంలోనే ఒక విమాన సర్వీసుని ప్రారంభించడం జరిగింది. మళ్లీ ఇప్పుడు రెండవ విమాన సర్వీసు ప్రారంభం కావడం గమనార్హం. ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానంతో రవాణ మరింత బలోపేతం చేస్తూ, భక్తుల రాకపోకలకు ఈ విమాన సర్వీసు గొప్ప సౌకర్యం కల్పించనుంది.



## కాసా గార్డెన్ బాలికల హాస్టల్ తనిఖీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం కాసా గార్డెన్‌లో బాలికలు హాస్టల్‌ను మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ పరిశీలించారు. బాలికలకు వసతి ఏర్పాట్లు భోజన సౌకర్యాలు భోజన నాణ్యతపై పలువురు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

## విద్యుత్ లైన్లకు మరమ్మతులు



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** ఫెంగల్ తుఫాను కారణంగా తొట్టంబేడు మండల పరిధిలో దెబ్బతిన్న విద్యుత్ లైన్లకు ఆదివారం ఆ శాఖ సిబ్బంది మరమ్మతులు చేశారు. తొట్టంబేడు మండల పరిధిలో 12 విద్యుత్ స్తంభాలు తుఫానుకు నేల కొరిగాయి. సంస్థకు రూ.2లక్షలు వరకు నష్టం వాటిల్లింది. పాత విద్యుత్ స్తంభాలు స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశారు. వర్షం సైతం లెక్క చేయకుండా విద్యుత్‌లైన్లు మరమ్మతు చేసిన సిబ్బందిని ఏఈ బాలాజీ అభినందించారు.

## ప్రమాదకర వాగులు దాటవద్దు : ఎస్ఐ

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** ప్రమాదకర వాగులు దాట వద్దని తొట్టంబేడు ఎస్ఐ ఈశ్వరయ్య సూచించారు. తొట్టంబేడు మండలం చిట్టత్తూరు వద్ద ప్రమాదకరంగా ప్రవహిస్తున్న వాగును ఆదివారం ఆయన పరిశీలించారు. ఎస్ఐ ఈశ్వరయ్య మాట్లాడుతూ బంగాళా ఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుఫాను కారణంగా తొట్టంబేడు మండలంలో భారీవర్షాలు కురుస్తున్నాయన్నారు. చిట్టత్తూరు, కారాకొల్లుతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో వాగులు, వంకలు జోరుగా ప్రవహిస్తున్నాయన్నారు. ఈ వాగులు దాటితే నీటి ప్రవాహ వేగానికి కొట్టుకు పోయే ప్రమాదముందని ఆయన అభిప్రాయపడ్డారు. తుఫానుకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అధికారులు అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉండి సహాయం అందిస్తారన్నారు.




## వరద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలోని వట్రపాలెం గ్రామంలో నివాసాలు ఉంటున్న ఇళ్ళల్లోకి నీరు చేరి పోవడంతో వారిని పరామర్శించేందుకు సూళ్లూరుపేట నియోజక వర్గం ఎమ్మెల్యే డా. ఎన్.విజయ్ శ్రీ, ఆదివారం వేటపాలెం ప్రజలను పరామర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మీరు ఎవరు అధైర్యపడవద్దని మీకు అండగా నేను, ప్రభుత్వ అధికారులు అందుబాటులో ఉన్నారన్నారు. మీకు ఏలాంటి విపత్తులు సంభవించిన మండల కేంద్రములో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నెంబర్‌కు కాల్ చేస్తే అధికారులు మిమ్ములను కాపాడేందుకు బాధ్యత తీసుకొని మిమ్ములను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట తహసిల్దార్ నరసింహారావు, ఎసై బ్రహ్మనాయుడు, సూళ్లూరుపేట పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు ఆకుతోట రమేష్, ఎ.జి.కిషోర్, వెంకట్ పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి జ్యోతి పూజోత్సవం 7వ తేదీకి మార్పు

**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** అయ్యప్ప స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏట తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలో నిర్వహించే అయ్యప్పస్వామి అఖండజ్యోతి పూజోత్సవం వాయిదా వేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు. ఆదివారం వారు మాట్లాడుతూ ఈనెల మూడవ తేదీ నాలుగవ తేదీలో నిర్వహించాల్సిన అయ్యప్పస్వామి అఖండ జ్యోతి పూజోత్సవాన్ని బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినందున తుఫాన్ ప్రభావంతో ఈనెల 7, 8వ తేదీలలో అయ్యప్ప స్వామి అఖండ జ్యోతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అయ్యప్పస్వామి సేవ సంఘం కమిటీ సభ్యులు తెలియజేశారు.

## ఉచిత నేత్ర చికిత్స శిబిరం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న రిక్రియేషన్ క్లబ్ ఆవరణంలో ఆదివారం చెన్నై శంకర్ నేత్రాలయ వారి సహకారంతో ఉచిత నేత్ర చికిత్స శిబిరం నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలు పురుషులు 25మందికి కంటి పరీక్షలు నిర్వహించగా ఇందులో కంటి ఆపరేషన్లకు 15 మందిని ఎంపిక చేసినట్లు డాక్టర్ తెలిపారు. వీరిని సోమవారం సాయంకాలం ప్రత్యేక బస్సులో చెన్నై శంకర్ నేత్రాలయం తీసుకువెళ్లి ఆపరేషన్ చేయించి తిరిగి వారి స్వస్థలాలకు పంపుతామన్నారు. ఈ కార్యక్రమంలోప్రెసిడెంట్ ప్రభ, సెక్రటరీ రామచంద్ర రెడ్డి, క్లబ్ నెంబర్లు, గోపాల్ పాల్గొన్నారు.



## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా రౌడి షిటర్లకు ఆదివారం కౌన్సెలింగ్ ఇచ్చారు. అసాంఘిక కార్యకలాపాలకు తావులేదని ఎట్టి పరిస్థితిలో కూడా ఉపేక్షించేది లేదని ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి చట్ట విరుద్ధ కార్యక్రమాలను నిర్వహించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలను అరికట్టాలంటే ప్రజల నుండి సహకారం ఎంతైనా అవసరమని, ఏదైనా సమాచారం ఉంటే పోలీస్ వారికి లేదా డైల్ 112/80999 99977లకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అన్నదాతలకు కల్పతరువు అరణియార్

**ప్రతి ఏటా జలాశయం పూర్తిగా నిండడం ఆనందదాయకం**

**గత ఆరేళ్లుగా గేట్లు పైకెత్తే భాగ్యం నాకు కలగడం పూర్వజన్మ సుకృతం**

**ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం భావోద్వేగం**

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పిచ్చాటూరు అరణి యార్ మధ్య తరహా ప్రాజెక్టు ఈ ప్రాంత ఆయకట్టు రైతులకు కల్పతరువని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కొనియాడారు. అరణి యార్ నీటి మట్టం 27 అడుగులు దాటిన నేపథ్యంలో ప్రాజెక్టు గేట్లను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా పైకెత్తి అధిక వరద నీటిని దిగువకు వదిలారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే గా ఉన్న గత ఆరేళ్ళు ప్రతి ఏటా ఈ ప్రాజెక్టు పూర్తిగా నిండడం.. తన చేతుల మీదుగా గేట్లను పైకెత్తి వరద నీటిని దిగువకు వదలడం తన పూర్వజన్మ సుకృతమని భావోద్వేగానికి గురయ్యారు. ఈ జలాశయం ప్రతి ఏటా పూర్తి స్థాయి లో నిండడం వల్ల దిగువన ఉన్న పిచ్చాటూరు, నాగలాపురంమండలాల రైతులు, ఈ మండలాలతో పాటు నింద్ర, కెవిబిపురం మండలాల మాత్స్య కార్మికులు సుభిక్షంగా ఉన్నారన్నారు. ఈ ప్రాంత అన్నదాతలు ఏడాదిలో మూడు పంటలు నీటి కొరత లేకుండా సంతోషంగా పండించుకుంటూ ఆనందంగా ఉన్నారన్నారు. భవిష్యత్తులో కూడా ప్రతి ఏటా ఇలాగే అరణియార్ జలాశయం నిండి.. పొంగి.. పొర్లుతూ ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయకట్ట రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తిరుమలలో జలాశయాలకు జలకళ

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఐదు ప్రధాన జలాశయాలు జలకళ సంతరించుకున్నాయి.



తిరుమలలో పాపవినాశనం, ఆకాశగంగ, గోగర్భం, కుమారధార, పసుపుధార జలాశయాలు ప్రధాన నీటి వనరులుగా ఉన్నాయి. వరద నీటి ప్రవాహంతో ఐదు జలాశయాల్లోకి నీరు చేరు కుంటోంది. గోగర్భం డ్యామ్ పూర్తిగా నిండిపోవడంతో గేట్లను తెరిచి నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రస్తుత నీటి నిల్వలు తిరుమలకు 200 రోజుల తాగునీటి అవసరాలకు సరిపోతాయి. మధ్యాహ్నం 2 గంటల సమయానికి జలాశయాల నీటిమట్టం వివరాలు ఇలా ఉన్నాయి.

**పాపవినాశనం డ్యాం:–** 694.25 మీ.697.14 మీ, నిల్వ సామర్థ్యం 5240లక్షల గ్యాలన్లు, ప్రస్తుత నిల్వ 4345లక్షల గ్యాలన్లు.

**గోగర్భం డ్యాం:–** 2894 అడుగులు 2894 అడుగులు. నిల్వ సామర్థ్యం 2833 లక్షల గ్యాలన్లు, ప్రస్తుతనిల్వ 2833లక్షల గ్యాలన్లు.

**ఆకాశగంగ డ్యాం:–** 857.85 మీ 865మీ. నిల్వసామర్థ్యం 685 లక్షల గ్యాలన్లు, ప్రస్తుత నిల్వ 306.50లక్షల గ్యాలన్లు.

**కుమారధార డ్యాం:–** 891.00 మీ. 898.24మీ. నిల్వ సామర్థ్యం 4258.98లక్షల గ్యాలన్లు, ప్రస్తుత నిల్వ 2372.76 లక్షల గ్యాలన్లు.

**పసుపుధార డ్యాం:–** 896.40 మీ. 898.24మీ. నిల్వ సామర్థ్యం 1287.51 లక్షల గ్యాలన్లు, ప్రస్తుత నిల్వ 950.39లక్షల గ్యాలన్లు.

# అద్దె భవనంలో అంగన్వాడి కేంద్రం... అవస్థల్లో పిల్లలు

**వి.కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని జవునిపల్లి, నెర్నపల్లి పంచాయతీలో దేయాలపల్లి, కోట నక్కనపల్లి గ్రామంలో దశాబ్దాల కాలంగా అంగన్వాడీ కేంద్రాన్ని ఏళ్లు గడుస్తున్న అద్దె భవనం లోనే నిర్వహించడం జరుగుతున్నది. గాలి వెలుతురు లేని ఇరుకు గదిలో పసి పిల్లలు అవస్థలుపడుతున్నారు.కనీస వసతులు లేని గదిలో నిర్వహించడం వలన అంగన్వాడీ పిల్లల మానసిక వికాసంపై ప్రభావం చూపే పరిస్థితులున్నాయని పిల్లల తల్లి తండ్రులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ పాఠశాల సమీపంలోని అద్దెభవనంలో అంగన్వాడీ కేంద్రం నడపడాన్ని పాలకులు,అధికారులు గమనిస్తున్నా కొత్త భవనం నిర్మాణానికి చర్యలు తీసుకోక పోవడం శోచనీయమని సామాజిక కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ చూపి అంగన్వాడీ కేంద్రానికి నూతన భవనం నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.






## ప్రజారోగ్య వ్యవస్థ బలోపేతానికి ఐఎంఎ కృషి

**ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు నందకిషోర్ వెల్లడి**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయడానికి "ఇండియన్ మెడికల్ అసోసియేషన్" కృషి చేస్తుందనిఅసోసియేషన్ రాష్ట్రఅధ్యక్షుడు డాక్టర్ గార్లపాటి నందకిషోర్ అన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐఎంఏ శాఖకు 22 వేల మందికి పైగా సభ్యులు ఉన్నారని, 26 జిల్లాలలో 99 శాఖలు ఉన్నాయన్నారు. ప్రతి జిల్లాలో ఐఎంఏ కనీసం నాలుగు గ్రామాలను దత్తత తీసుకొని, అక్కడ ప్రజల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలని ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ఏ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న అక్కడ ప్రజల ఆరోగ్యం కీలక పాత్ర పోషిస్తుందని,ఆరోగ్య పరిరక్షణలో మాసభ్యులు ప్రభుత్వానికి చేయూతనిస్తారన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలు ఎక్కువగా రక్తహీనతతో బాధపడుతున్నాంని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇప్పుడు క్యాన్సర్, రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘకాల వ్యాధులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వాటి నిరోధముకు ప్రజా చైతన్య కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించామన్నారు. అలాగే మన దేశంలో యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఎఎం.ఆర్) ప్రమాదం పొంచి ఉందని, దీనివల్ల రాబోయే రోజుల్లో అంటు వ్యాధుల నుండి ప్రజల్ని రక్షించటం కష్టమవుతుందన్నారు. విచక్షణా రహితంగా యాంటీబయాటిక్స్ వాడటమే అందుకు కారణమన్నారు. మోతాదు ప్రకారం మందులు వాడకపోతే యాంటీ మైక్రోబియల్ రెసిడెన్స్‌కు దారితీస్తుందన్నారు. ఇప్పటికే ఈ రెసిస్టెన్స్ కారణంగా క్షయ వ్యాధిని నిర్మూలించలేక పోతున్నామన్నారు. అనంతరం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పూర్వ జాతీయఉపాధ్యక్షుడు డాక్టర్ దగ్గుమాటి శ్రీహరి రావు మాట్లాడుతూ వైద్యులకు సింగిల్ విండో విధానం ఉండాలని వేస్టే మేనేజ్మెంట్ ద్వారా హాస్పిటల్‌లో ఉన్న బెడ్స్‌కి అన్నింటికీ కాకుండా సరాసరిన, అలాగే బరువును బట్టి గానీ ఛార్జ్ చేయాలని,15 మీటర్లు కన్నా తక్కువ ఉన్న ఆసుపత్రులకు ఫైర్ ఎన్ఓసి లేకుండా రెన్యూవల్ చేయాలని కోరారు. ఐఎంఎ అధ్యక్షుడు డాక్టర్ జనార్ధన్, నూతన అధ్యక్షుడు డాక్టర్ ఎఆర్.రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ టి.సేవ కుమార్, నూతన కార్యదర్శి డాక్టర్ ఎం.శ్యామ్ బాబు, కోశాధికారి డాక్టర్ రెడ్డప్ప పాల్గొన్నారు.



## ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలి

**- తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ ఉషారాణి**

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** విద్యార్థులు ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ ఉషారాణి తెలిపారు. ఆదివారం చిత్తూరు నగరం లోని స్థానిక సావిత్రమ్మ ప్రభుత్వ మహిళా కళాశాలలో ఎయిడ్స్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ ఆర్ఆర్సి వైఆర్‌సిలు సంయుక్తంగా జోరున కురిసే వర్షంలో సైతం ఎయిడ్స్ అవగాహన ర్యాలీని నిర్వహించాయి. విద్యార్థినులకు వక్తృత్వ ముగ్గుల పోటీలు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్ షమ్స్ అక్తర్, యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ కుమారి వైష్ణవి, రెడ్ రిఫర్ క్లబ్ కోఆర్డినేటర్ కోమలాదేవి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం డాక్టర్ టి.వినీల, డాక్టర్ బి. తిరు కుమార్, షోహలత తదితరులు పాల్గొన్నారు.





## ఉధృతంగా స్వర్ణముఖి నది

**- బాలిరెడ్డిపాలెం - గంగన్న పాలెం గ్రామాల మధ్య రోడ్డుకి అడ్డుగా ఇసుక మూటలు**

**వాకాడు మేజర్ న్యూస్ :** వాకాడు మండల పరిధిలోని బాలిరెడ్డిపాలెం గంగన్నపాలెం గ్రామాల మధ్య స్వర్ణముఖినది కాజువే వంతెనపై వరద ప్రవాహం రావడంతో రోడ్డుకి ఇరువైపులా గ్రామస్తులు, అధికారులు ఇసుక మూటలు వేశారు. ఫెంగల్ తుఫాను ప్రభావంతో నిరవధికంగా కురిసిన భారీ వర్షాలకు స్వర్ణముఖి నదిలో వరదనీరు ప్రవాహం ఉధృతం కావడంతో వాకాడు బ్యారేజ్ గేటులు ఆదివారం ఎత్తడంతో జలాలను విడుదల చేయడంతో బాలిరెడ్డిపాలెం వద్ద స్వర్ణఖ నది వంతెనలో లెవెల్ కాజు వే మీద సుమారు 5 అడుగుల పైనే వరద నీరు ప్రవహిస్తూ ఉండడంతో రెవెన్యూ అధికారులు, ఆర్అండ్‌బి అధికారులు, పోలీసు శాఖ అధికారులతో కలిసి గంగనపాలెం దారి మార్గాన్ని ఇసుక మూటలు అడ్డుకట్టగా తో పాటు, జెసిపి ద్వారా రోడ్డు ముందు మట్టి వేశారు, దీంతో గంగన పాలెం గ్రామం లోని వరద నీరు రాకుండా ఆపు దల చేయడంతో ప్రజలు ఊపిరి పిలుస్తున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సందీప్ కుమార్, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ అఖిల్ యాదవ్, ఆర్ అండ్ బి అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఉన్నారు.







## కాదలూరులో నీట మునిగిన పంటలు

**- పరిశీలించిన ఎమ్మెల్యే నెలవల**

**తడ, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం ప్రభావంతో పెంగల్ తుఫాన్‌గా మారి గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో తడ మండలంలోని కాదలూరులో నీట మునిగిన పంట పొలాలను ఆదివారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడారు. పెంగల్ తుఫాన్ కారణంగా నియోజకవర్గంలో ఎలాంటి ప్రమాద సంఘటనలు చోటుచేసుకోలేదన్నారు. నియోజకవర్గంలో లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి అన్న సదుపాయాలను కల్పించామని తెలియజేశారు. నియోజకవర్గంలోని అధికారులు అప్రమత్తంగా ప్రజలకు అందుబాటులో ఉన్నారని తెలిపారు. అత్యవసర సమయాల్లో సచివాలయంలో ఉన్న అధికారులను ప్రజలు సంప్రదించాలని కోరారు. కాళంగి డ్యాం నుండి విడుదల చేసిన 7,000 క్యూసెక్కుల నీటి కారణంగా కాళంగి నదిలో నీరు ఉధృతంగా ప్రవహిస్తుందని, దీనితో కాదలూరు మాంబట్టు, వెండ్లూరుపాడు తోపాటు పలు గ్రామాల్లో పంట పొలాలు నీట మునగడంతోపాటు రోడ్లు దెబ్బతిన్నాయని తెలిపారు. కాదలూరు వద్ద కాళింగి నదిపై బ్రిడ్జి ఎత్తు పెంచేందుకు కృషి చేస్తామన్నారు. రాగల మూడు రోజులు ఓ మోస్తరు నుండి భారీ వర్షాలు కురువను ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శరత్ కుమార్, ఎంపీడీఓ ఎన్ విజయ్ కుమార్, ఎస్సై కె కొండప నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు వేలూరు చంద్రయ్య, విజయమ్మ, చెంచురామయ్య, మధు, రవి, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ : చిత్తూరు కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్‌న్యూస్:** నేడు చిత్తూరు కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంను ఉ.9.30 గం.ల నుండి మ.1 గం.వరకు కలెక్టరేట్ లోని నూతన సమావేశపు మందిరం నందు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు.దీని తో పాటు నియోజక వర్గ,మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల



పరిష్కార వేదికలో నియోజక వర్గ, మండల స్థాయి అధికారులందరూ విధిగా హాజరుకావాలని ఆదేశించారు.

**నేడు జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలకు సెలవు**

జిల్లా లో ఫెంగాల్ తుఫాన్ నేపథ్యం లో ముందస్తు చర్యలలో భాగంగా జిల్లా లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు, కళాశాలలకు 2 వ తేదీ సోమవారం సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## భక్తులతో కిటకిటలాడిన బోయకొండ



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మను దర్శించుకోవడానికి ఆంధ్ర కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో ఉదయం 6 గంటలకు బారులు తీరి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆదివారం అమావాస్య కావడంతో విద్యార్థులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.ప్రధాన అర్చకులు అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో అలంకరించారు. భక్తులకు ఏటువంటి ఇబ్బంది కలగకుండా ఆలయ ఈవో ఏకాంబరం తీర్థప్రసాదాలు అందరికీ అందేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ఆదివారం అమావాస్య సందర్భంగా అధిక సంఖ్యలో వాహన పూజలు జరిగాయి. పెదబోగము చిన్న బోగము సమర్పించే ప్రదేశాన్ని కార్యనిర్వాహణ అధికారి ఏకాంబరం సందర్శించారు. పోలీసు సిబ్బందితో అమ్మవారిని దర్శించుకొని,కొండపైన ట్రాఫిక్ అంతరాయాలు కలగకుండా బందోబస్తు ఏర్పాటుచేశారు.అలాగే కొండపైన జేబుదొంగలున్నట్లు హెచ్చరికలు జారీచేశారు. అర్చకులు గంగిరెడ్డి, కృష్ణప్ప,సుధాకర్, దాము,చిన్న గంగిరెడ్డి ఆలయ సిబ్బంది రామనాథం,వీరకుమార్,మణి, కృష్ణారెడ్డి,సుధాకర్ రెడ్డి,సురేందర్ రెడ్డి,తాతయ్య పాల్గొన్నారు.





## కాలువ దిగువకు కాలంగి రిజర్వాయర్ నీల్లు

**కేవిబి పురం, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో పెయింజల్ తుఫాను ప్రభావంతో విస్తారంగా కురుస్తున్న వర్షాలు కారణంగా మండలంలోని కాలంగి రిజర్వాయర్‌కు నీరు అధికంగా చేరింది దీన్ని పరిశీలించిన అధికారులు 10 మినీ గేట్ల ద్వారా ఆరడుగుల ఎత్తున ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు అలాగే అధికారులు కాలంగి రిజర్వాయర్‌లో సామర్థ్యాన్ని 20.2 అడుగులకు చేరిన నీటిమట్టం రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం 24 అడుగులు మూడు ప్రధాన గేట్లు ఉండగా 18 మినీ గేట్లు ఉన్నాయి అని తెలియజేశారు.

## పరవళ్ళు తొక్కుతున్న స్వర్ణముఖినది

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలకు స్వర్ణముఖినది పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తోంది. గురువారం నది ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షానికి ఆదివారం ఉదయానికల్లా నీటిమట్టం బాగా పెరిగింది. ఇరువైపులా ఉన్న గట్లను తాకుతూ స్వర్ణముఖి ఉధ్రుతంగా ప్రవహించే దృశ్యాలను వీక్షించేందుకు శ్రీకాళహస్తి పట్టణ వాసులు తరలి వచ్చారు. ముక్కంటి ఆలయ సమీపంలో భక్తకన్నప్ప వంతెన పైనుంచి నదీ ప్రవాహాన్ని తిలకిస్తూ. సెల్ఫీలు తీసుకుంటూ సందడిగా గడిపారు. పలువురు మహిళలు స్వర్ణమ్మకు హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.



## తుఫాన్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గం లో పెంగాన్ తుఫాన్ ప్రభావం. దీనితో కార్వేటి నగరం మండలం లోని ఆలత్తురు పంచాయతీ అమ్మగారి చెరువు నిండడంతో నీటి ప్రవాహాన్ని గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు, విప్ డాక్టర్ వి ఎం థామస్ పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తుఫాన్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలను సురక్షితమైన ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించి లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన అనంతరం జల హారతి ఇచ్చారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రాణానికి కలకుండా చూసుకోగలరు. మండలంలో ఉన్న చెరువులు, కృష్ణాపురం జలాశయం అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్, చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ రైతు జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరాజు, రాష్ట్ర రైతు కార్యనిర్వ కార్యదర్శి మాదిరాజు జనార్దన్ రాజు, మాదిరాజు మురళీకృష్ణ రాజు, అన్నా రెడ్డి హేమంత్ రెడ్డి, బి గాల రమేష్ ,అన్నా రెడ్డి రమేష్ రెడ్డి, పరంధాం, గుండయ్య, ఎంపీడీవో చంద్రమౌళి, తాసిల్దార్ నాగరాజు మండల స్థాయి అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# స్వర్ణముఖి నదికి జలకళ



**నాయుడుపేటరూరల్, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం పెంగల్ తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు తోడు ఎగువ ప్రాంతాల నుండి వాగులు వంకల ద్వారా స్వర్ణ ముఖ్య నదికి భారీ స్థాయిలో నీరు చేరడంతో నదికి మరోసారి జలకళ సంతరించుకుంది. ఆదివారం స్వర్ణముఖి నదికి భారీ స్థాయిలో నీరు చేరడంతో పట్టణ సమీపంలోని తిమ్మాజీ కండ్రిగ కాజీపేపై వరద నీరు ప్రవహించే అవకాశం ఉండడంతో స్థానిక పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. పట్టణంలోని మహిళలు స్వర్ణముఖి నది వద్దకు చేరుకుని గంగమ్మకు పూజలు నిర్వహించారు.

# జలమయంలో పాఠశాలలు

**నాయుడుపేటరూరల్, మేజర్‌న్యూస్:** జలదిగ్బంధంలో అరవపెరమిడి ప్రాథమిక పాఠశాల,





కాపులూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల. బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం, ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నాయుడుపేట మండలంలోని పలు పాఠశాల ప్రాంగణాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. అనేక గ్రామీణరోడ్లు చిన్నబిన్న అయ్యాయి, మండలంలోని అరవ పిరమిడి పాఠశాల ప్రాంగణం, కాపులూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల జరదగ్బంధంలో చిక్కుకుంది. కాపులూరు పాఠశాలకు ప్రహరీ గోడ లేనందువల్ల చిన్నపాటి వర్షం కురిసినా తరగతి గదులు, ఆటస్థలం వర్షం నీటితో నిండిపోతున్నాయి. దీనితో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ చొరవ చూపి కాపులూరు జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించడం తోపాటు పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపరిచి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని ఆగ్రామ ప్రజలు కోరుతున్నారు. కాగా మండలంలో శనివారం 87.6సెం:మీ వర్షపాతం నమోదయింది. ఇదే విదంగా వర్షం కొనసాగితే చెరువులు, కాలువలు తెగిపోతాయి. ఈ మధ్య కాలంలో రైతులు వరి నాట్లు వేశారు, పంటలకు ఇబందికరం మారుతుంది.

## తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే భాను



**నగరి, మేజర్‌న్యూస్:** ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్నందున నగరి నియోజకవర్గ ప్రజలు అందరు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వర్షాలు కారణంగా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. ప్రజలు ప్రయాణాలు రద్దు చేసుకుని ఇళ్లల్లో క్షేమం గా ఉండాలని సూచించారు. ఎటువంటి నష్టం వాటిల్లకుండా అధికారులు అప్ర మత్తంగా ఉండి సహాయ చర్యలు చేప ట్టాలని అధికారులను ఆదేశించారు.

**సహాయ చర్యలు వెంటనే చేపట్టాలి :** తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేసి అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని నగరి మునిసిపల్ అధికారులను కోరిన ఎమ్మెల్యే భాను

## కావేటీపురం, అనంతప్ప నాయుడు కండ్రిక రహదారి మూసివేత



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి కుశస్థలి నదిలో వర్షపు నీరు ప్రవహించడంతో కావేటీపురం, అనంతప్ప నాయుడు కండ్రిక గ్రామస్తులు ఇరువైపులా వెళ్తున్నారు. ముందుజాగ్రత్తగా గ్రామస్థుల భద్రత కోసం పోలీస్‌సిబ్బంది రెండు వైపుల నుండి మార్గాన్ని మూసివేసారు.

## నేలకూలిన 90 సంవత్సరాల మర్రిచెట్టు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** స్థానిక ఎంపీడీఓ కార్యాలంలో సుమారు 90 సంవత్సరాలు మడిచెట్టు శనివారం రాత్రి వర్షానికి కుప్పకూలింది. హోటల్ మీద పడింది. హొటల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకుడు మునికృష్ణ గాయాల పాలయ్యాడు. ఘటన తెలుసుకున్న తహశీల్దార్ నాగరాజు, రెవెన్యూ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. చెట్టు పడడం వల్ల పరిస్థితి ప్రాంతాల్లో రాత్రి నుంచి విద్యుత్ సరఫరా లేక కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రభుత్వ కార్యాలయాలు, వడ్డి ఇండ్లు కాలనీవాసులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. చెట్టు పూర్తిగా తొలగించడంతో విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు.



# అలరించిన కృష్ణవేణి సంగీత నీరాజనం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పర్యటక, సాంస్కృతిక, టెక్స్ టైల్ మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా సంగీత కచేరి ఆదివారం నిర్వహించారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో నిర్వహించిన కృష్ణవేణి సంగీత నీరాజనం శ్రోతులను అలరించాయని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎస్వియు విసి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, స్టూడెంట్ అఫైర్స్ ఎస్పీఎంవివి, రీటా చౌదరి కేంద్ర ప్రభుత్వ సంగీత నాటక అకాడమి ప్రో.కాత్యాయని, కేంద్ర ప్రభుత్వ సదరన్ జోన్ టూరిజం డిపార్ట్మెంట్ ఆర్డి వెంకటేశన్, నోడల్ అధికారిణి ఆం.ప్ర సాంస్కృతిక శాఖ నెల్లూరు జిల్లా మ్యూజిక్ కాలేజీ జ్యోతి, ఏపీ టూరిజం శాఖ ఆర్డీ రమణ ప్రసాద్ పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కృష్ణవేణి సంగీత నిరాజనం శ్రోతలను ఆకట్టుకునిందని తెలియజేశారు. విద్వాన్ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్, విదుషి బుల్లెమ్మ బృందం గాత్ర సంగీత కచేరికి అభినందనలు తెలిపారు. గతంలో సీఎం చంద్రబాబు స్థానికులకు శ్రీవారి దర్శనం భాగ్యం కల్పించా రని, నేడు కూటమి ప్రభుత్వంలో కూడా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు స్థానికులకు జరిగిన పాలకమండలి సమావేశంలో ప్రతినెల మొదటి మంగళవారం శ్రీవారి దర్శనం కల్పించేందుకు చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. కృష్ణవేణి సంగీత్ నిరాజనం నిర్వహించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఆధ్యాత్మిక, ఎకో టూరిజం, బీచ్ టూరిజం, టూరిజం ప్రమోషన్ కార్యక్రమాలను తిరుపతిలో చేపట్టి జిల్లాను అభివృద్ధి చేసేందుకు సిఎం, డిప్యూటీ సీఎం, టూరిజం శాఖ మంత్రి ఎనలేని కృషి చేస్తు న్నారని కొనియాడారు. ఎస్వీ యూనివర్సిటీ విసి అప్పారావు మాట్లాడుతూ గరిమెల్ల బాలకృష్ణ ప్రసాద్ దివ్య కచేరీలు ఎంతో ప్రాచుర్యం కలవన్నారు. అన్నమాచార్య కీర్తనలు ఎన్నో వారు వీనుల విందుగా శ్రోతలకు పలు కార్యక్రమాలలో పాల్గొని అందించారని తెలిపారు.

సాంస్కృతిక ఘనత కలిగిన సంగీత కచేరీలను ఆంధ్రప్రదేశ్ అంతటా ప్రముఖ ఆధ్యాత్మిక ప్రదేశాలలో నిర్వహిస్తున్నారనీ, సంగీత అభిమానులకు కచేరీల నిర్వహణ ద్వారా సుస్వర వారసత్వ, భక్తి సంబంధ అనుభూతిని అందించడానికి కృష్ణవేణి సంగీత నీరాజనం వేడుక సిద్ధమైందనీ ప్రాంతీయ సంచాలకులు ఏపీ టూరిజం, తిరుపతి డా.రమణ ప్రసాద్, నోడల్ అధికారి జ్యోతిర్మయి ప్రిన్సిపాల్ గవర్నమెంట్ మ్యూజిక్ కాలేజి, నెల్లూరు సంయుక్తంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.






# గ్రానైట్‌లో నిలువదోపిడీ .. పర్మిట్ లేకున్నా నో ప్రాబ్లం

**- ప్రభుత్వ ఆదాయాన్నికి గండి**
**- అడ్డుకోని అధికారులు**

**గుడిపాల మేజర్‌న్యూస్:** గ్రానైట్ దోపిడీ తారాస్థాయికి చేరింది.. రాత్రయితే రహదారుల వెంట గ్రానైట్ లారీలు పరుగిడుతున్నాయి. గత ఐదేళ్లలో వైకాపా పాలనలో రూ. వేల కోట్లు ప్రభు త్వానికి పర్మిట్ల రూపంలో చెల్లించాల్సిన రాయల్టీని ఎగ్గొట్టి అక్రమ మార్గంలో గ్రానైట్ దోచేశారు. ఈ ఏడాది జూన్ 4న కౌంటింగ్ అనంతరం తెదేపా కూటమి ప్రభుత్వం గ్రానైట్కు పర్మిట్ల మంజూరు నిలిపేసి క్వారీల్లో తవ్వకాలు, అక్రమాలపై తనిఖీలు చేయించింది.. తదు పరి ఆదేశాలు ఇచ్చే వరకు గ్రానైట్ రవాణా చేయరాదని ప్రభుత్వం ఆదేశించినా క్వారీల నుంచి గ్రానైట్ రాళ్లు పాలిషి పాలిషింగ్ యూనిట్లకు చేరుతునే ఉన్నాయి.

**నేటికీ చర్యల్లేవ్..**

నలుపు, తెలుగు, రంగు గ్రానైట్ రాళ్లు, రాయి పరిమా ణాన్ని బట్టి క్యూబిక్ మీటరుకు రూ.2 వేల నుంచి రూ. 3 వేల వరకూ రాయల్టీ చెల్లించాలి. పర్మిట్లు మంజూరు చేసే బాధ్యతను ఓ ప్రైవేటు సంస్థకు గత వైకాపా ప్రభుత్వం అప్పగించింది. వారికి 2025 ఫిబ్రవరి వరకూ ఈ ఒప్పందం ఉంది. అయితే ఈ లోగా తెదేపా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పర్మిట్ల మంజూరును నిలిపేయాలని ఆదేశించింది. అయితే కొందరు తమకున్న రాజకీయ పలుకుబడితో గ్రానైట్ను అక్రమంగా రవాణా చేస్తున్నారు. గత మూడు నెలల్లో దీన్ని అడ్డుకుని చర్యలు చేపట్టిన సంఘటనలు వేళ్లపై లెక్కించవచ్చు. అంటే దోపిడీ దర్జాగా సాగడం సహా సరిహద్దులు దాటేస్తున్నా తీసుకున్న చర్యల్లేవంటే ఆశ్చర్యం కలగక మానదు. దీనికి సంబంధించిన అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## బంగారు వ్యాపారుల సంక్షేమమే లక్ష్యంగా నిరంతర కృషి : రాష్ట్ర అధ్యక్షుడు విజయకుమార్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని బంగారు వ్యాపారుల సమస్యలు పరిష్కరించడంతో పాటు వారి సంక్షేమానికి రాష్ట్ర జ్యువలరీ సోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.విజయకుమార్ తెలిపారు. తిరుపత్ని చిత్తూరు, అన్నమయ్య సంయుక్త జిల్లాలో బంగారు, సిల్వర్ మర్చట్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణస్వరం ఆదివారం ఓ ప్రైవేటు హెూటల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వ్యాపారుల అభ్యున్నతికై ఇటీవల విజయవాడలో గోల్డ్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి తద్వారా వ్యాపారుల వ్యాపార దృక్పథంపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు పర్యటిస్తూ ఆయా జిల్లాల్లో అసోసియేషన్ నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా తిరుపతి, చిత్తూరు. అన్నమయ్య జిల్లాలతో అసోసియేషన్ ఏర్పాటు చేసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మూడు జిల్లాల అసోసియేషన్ అధ్యక్షుడుగా కేవీ. సత్యనారాయణ. గౌరవాధ్యక్షుడుగా ప్రకాష్ పోకర్ణ చంద్, ఉపాధ్యక్షుడుగటా ఎస్. జితేంద్రకుమార్, ప్రధాన కార్యదర్శిగా ఎన్.నాగరాజు, కార్యదర్శులుగా వీఆర్. శ్రీనివానద్వారక, కోశాధికారిగా పి. శాంతిలాల్ పరీక్, సహాయ కార్యదర్శులుగా నామా రాజేష్, కె.గణేష్, వెంకటరమణ, మునిహరన్, మస్తాన్, అజీత్ కుమార్, నటరాజన్, సునిల్ కుమార్, అంకిత్ జైన్, లలిత్ కుమార్లతో పాటు ఫైనాన్స్ కమిటీ చైర్మన్ గా పి.షణ్ముగం, డి.కిషోర్ సింగ్, ఎల్.వంశీకృష్ణ, మథన్ లాల్, మహేష్ లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నూతన అధ్యక్షు కేవీ. సత్యనారాయణ మాట్లాడుతూ వ్యాపార రంగంలో వ్యాపారులు నైపుణ్యాలనుర పెంపొందించుకొని ఆ రంగం రాణించేందుకు అసోసియేషన్ కృషి చేస్తుందన్నారు. అలాగే వ్యాపారుల సమస్యలపై స్పందిస్తూ వాటి పరిష్కారం' కోసం కృషి చేస్తామని తెలిపారు. వ్యాపారులందరూ సమిష్టిగా రాణిస్తూ అభివృద్ధి పథంలో పయనించేందుకు సహకారం అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జ్యువలరీ అసోసియేషన్ చీఫ్ ఆర్గనైజర్ శాంతిలాల్, మూడు జిల్లాలకు చెందిన బంగారు, స్విలర్ వ్యాపారులు పాల్గొన్నారు.







## తైక్వాండో గ్రేడింగ్ టెస్ట్‌లో విద్యార్థులు ప్రతిభ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** స్థానిక శ్రీదేవి కాంప్లెక్స్ తైక్వాండో ట్రైనింగ్ సెంటర్‌లో ఆదివారం విద్యార్థినీ విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలను నిర్వహించారు. ఇందులో పసుపు, పసుపు-1, గ్రీన్, గ్రీన్-1, బ్లూ, బ్లూ -1 రెడ్ కేటగిరీలో బెల్ట్ గ్రేడింగ్ టెస్టులో పలువురు క్రీడాకారులతో పాటు, ఎస్వి అరవింద కంటి ఆసుపత్రికి చెందిన నర్సింగ్ సిబ్బంది ప్రతిభ చాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ మానసిక నిపుణులు డాక్టర్ అనుపమ హాజరై ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు వివిధ కలర్ బెల్టులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తైక్వాండో అనేది ఒక క్రీడ మాత్రమే కాదని మహిళలకు, బాలికలకు ఆత్మ రక్షణగా నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించిన నూతన స్పోర్ట్స్ పాలసీకి అనుగుణంగా ప్రతి ఒక్కరు జాతీయస్థాయిలో పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బెల్ట్ పరీక్ష నిర్వాకుడు మాస్టర్ గోపి నాయుడు, ట్రైనింగ్ సెంటర్ డైరెక్టర్ గీత, శిక్షకులు భవిష్య, సంజన పాల్గొన్నారు.

## పేదలకు వస్త్ర, అన్నదానం





**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** జిత్తు జ్యువలరీస్ వ్యవస్థాపకుడు జేపీ.శనక్ రాజ్ 15వ వర్ధంతిని పుర స్కరించుకొని వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం పేదలకు వస్త్రదానం, అన్నదానం చేశారు. ఇందులో భాగంగా రుయా ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం చేశారు. అలాగే పుట్ పాత్ పై ఉన్న నిరాశ్రయులై అనాథలకు దుప్పట్లు, పంపిణీ చేశారు. పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా జిత్తు జ్యువెలరీస్ అధినేత జితేందర్ మాట్లాడుతూ తన తండ్రి జయంతి, వర్ధంతి సందర్భంగా ప్రతి ఏటా పలు సేవా కార్యక్రమాలతో పేదలకు చేయూతనివ్వడం సంతోషకరంగా ఉందని తెలిపారు. తన తండ్రి సేవ దృక్పథాన్ని తాను కొనసాగించడం చాలా సంతృప్తిగా ఉందని తెలిపారు. తన తండ్రి నేర్పిన సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తానని తెలియజేశారు. దీనికి ముందు వారి తండ్రి చిత్రపటానికి కుటుంబ సభ్యులతో కలిసి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దేవేందర్, ప్రవీణ్, రాకేష్, రాజేందర్, యువరాజ్, పియూస్, రాజ్విర్, లీల, జస్వ, కాంత, రాఖీ, సుష్మ పాల్గొన్నారు.

## టైం లాండ్ వాచ్ షో రూమ్ ప్రారంభం



**తిరుపతి ఎడ్యుకేషన్, తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలోని వివి మహల్ రోడ్ నందు ఆంధ్రప్రదేశ్ లోని బిగ్గెస్ట్ షోరూమ్ టైం లాండ్ వాచ్ షోరూమ్ ను ఆదివారం ప్రముఖులు చే ప్రారంభించారు. ఈ వాచ్ షో రూమ్ నందు అలెగ్జాండర్ క్రిస్ట్, వాలెంటైన్, టైంఎక్స్, టైంక్స్ నేషనల్, ఇంటర్నేషనల్ వివిధ రకాల కంపెనీలకు సంబంధించిన వాచీలు అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే మా మా షో రూమ్ నందు వంద రూపాయలు నుండి 5 లక్షల రూపాయలు విలువ చేసి వాచీలతో పాటు, ఏటువంటి వాచ్ అయిన సర్వీస్ చేయగల టెక్నీషియేషన్స్ అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బత్తుల చంగల్ రాయల్, టిడిపి నాయకులు మబ్బు దేవ నారాయణరెడ్డి, కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణయ్య, షోరూమ్ మేనేజర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోట చెరువులను తహశీల్దార్ తనిఖీ



**కోట, మేజర్‌న్యూస్:** మండలంలో ఆది వారం తహశీల్దార్ పర్యవేక్షణలో తుఫాను వల్ల చెరువుల పైన తనిఖీ నిర్వహించారు తహశీల్దార్ ఇందులో భాగంగా ఇరిగేషన్, అసిస్టెంట్ ఇంజనీరు ,ఇరిగేషన్ శాఖ వారి తో పాటు వీఆర్వోలతో కలిసి మండలం లోని ఇరిగేషన్‌కి సంబంధించి ప్రతి చెరువులని చూసేటందుకు తహశీల్దార్ వచ్చారు. అందులో భాగంగా ప్రస్తుతం మండలంలో తుఫాన్ వల్ల ఏ ఇబ్బందులు లేవని తెలిపారు. మండలంలోని 44 ఎంఐ ట్యాంకులలో 23 ట్యాంకులు పూర్తిగా నిండి వున్నవి. మిగిలినవి 75% ఉన్నాయని తెలిపారు.

## నీటి ప్రవాహంలో వాహన రాకపోకలు నిలిపేయండి

**దొరవారిసత్రం మేజర్‌న్యూస్ :** ఆర్అండ్ బి రోడ్లపై ఉధృతిగా ప్రవహిస్తున్న నీటి ప్రవాహంలో ఏ వాహనం వెళ్లకుండా, ప్రమాదాలు జరగకుండా ఆపేయాలని వీఆర్ఏలకు తహశీల్దార్ శైలాకుమారి' ఆదేశించారు. ఆదివారం తహశీల్దార్ సిబ్బందితో కలిసి తనియాలి బూదూరు గ్రామాల వైపువెళ్లే కాలంగి నదిపై ఉధృతంగా ప్రవహిస్తున్న నీటి ప్రవాహ ప్రదేశాన్ని పరిశీలించారు. ప్రవహించేనీటి మార్గం గుండా ఏ వాహనం వెళ్లకుండా ఆపేయాలని సూచించారు. ఏకొల్లు పంచాయతీ పరిధిలో ఉన్న వెదురుపట్టు గ్రామానికి వెళ్లే పాల కాలువ రోడ్డుపై ప్రవహిస్తున్న నీటిమట్టాన్ని పరిశీలించారు. ఈ రోడ్డు మార్గంలోను ఏ ఒక్క వాహనం కూడా నీటిలో వెళ్లకుండా కట్టడి చేయాలని, ప్రవహించే నీటిలో ప్రయాణించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని వెల్లడించారు. తహశీల్దార్‌వెంట వీఆర్వో వినయ్, అయ్యప్ప,తెలుగుదేశం పార్టీ నాయకులు నాగేంద్ర నాయుడు పాల్గొన్నారు.



## ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండండి : చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ చైర్ పర్సన్



**చిత్తూరుఅర్బన్ మేజర్‌న్యూస్:** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా హక్కుల మార్గాన్ని అనుసరిద్దామని, నా ఆరోగ్యం నా హక్కు నినాదంతో ముందు కెళ్లాలని, ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని చుడా చైర్ పర్సన్ కటారి హేమలత తెలిపారు. ఆదివారం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి నుంచి గాంధీ విగ్రహం వరకు "ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ కార్యక్రమం చూడ చైర్ పర్సన్ మరియు డిఎం అండ్ హెచ్ ఓ డా .ప్రభావతి దేవి జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ నందు హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణకు నినాదాలతో అపోలో విద్యార్థులు గాంధీ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టి ప్రతిజ్ఞ నిర్వహించారు. తదనంతరం జెడ్పి మీటింగ్ నందు హెచ్ఐవి ఎయిడ్స్ పై కళా జాతర బృందం తో సమావేశంనిర్వహించడమైనది.ఈ సందర్భంగా చుడా చైర్ పర్సన్ మాట్లాడుతూ... చాలా మంది ఎయిడ్స్ వ్యాధి వచ్చినట్లయితే చాలా ఇబ్బంది పడుతుంటారని,ఎయిడ్స్ సోకిన వారిని ఎవరైనా వారిని చులకనగా చూసినట్లయితే రూ. లక్ష జరిమానా విధించ బడుతుందని,ప్రజల్లో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపడు తున్నామని, మందుతో పోలిస్తే ఎయిడ్స్ వ్యాధి తగ్గు ముఖం పడుతుందని,ఎవరికైనా ఎయిడ్స్ వ్యాధి ఉన్నట్టు తెలిసినట్లయితే ముఖ్యంగా గర్భవతులు చెకప్ చేయించుకోవాలని, ఒకవేళ తల్లికి ఉన్నట్లయితే పిల్లలకి సోకకుండా చర్యలు చేపట్టేందుకు వీలుగా ఉంటుందని, ఎయిడ్స్ రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని,రాబోయే రోజుల్లో ఎయిడ్స్ నివారణపై చర్యలు తీసుకొని రాష్ట్రంలో ఎక్కడ ఎయిడ్స్ వ్యాధి లేకుండా చేసేందుకు చర్య చేపడతామన్నారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ... నిశ్శబ్దాన్ని ఛేదించి ప్రతీ ఒక్కరూ హెచ్.ఐ. వి.ఎయిడ్స్ వ్యాధి గురించి మాట్లాడుకున్నపుడే ప్రజల్లో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి పై చైతన్యం వస్తుందని అన్నారు. ఈ సంవత్సరం 2024హక్కుల మార్గాన్ని అనుసరిద్దాం..నా ఆరోగ్యం నా హక్కు నినాదంతో ముందు కెళ్లాలనే అన్నారు.జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్ మాట్లాడుతూ... దేశంలో ఉన్న ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులలో మన రాష్ట్రము రెండవ స్థానంలో ఉందని మన జిల్లాలో ఏ.ఆర్.టి.కేంద్రాల ద్వారా చికిత్స పొందుచున్న హెచ్.ఐ.వి. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు 6,381 మంది ఉన్నారని తెలిపారు. జిల్లాలో మొత్తం 9 ఐ.సి.టి.సి.కేంద్రాల ద్వారా సేవలు అందిస్తున్నామని, వ్యాధిగ్రస్తులుకు ఏ.ఆర్.టి కేంద్రాల ద్వారా మందులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అవగాహనతోనే ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తిని నియంత్రణ చేయడానికి వీలుందని పిలుపు నిచ్చారు. హెచ్ఐవి/ఎయిడ్స్-సుఖ వ్యాధులపై ప్రతి సంవత్సరము డిసెంబర్ 1న ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహిస్తారని తెలిపారు. డిసెంబర్ 11వ తేదీ వరకు పాఠశాలలు, కళాశాలలు, స్వయం సహాయక బృంద సభ్యులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని రంగోలి పోటీలు, స్కిట్స్, ఫోక్ సాంగ్స్ ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమములో అపోలో ప్రొఫెసర్ డాక్టర్ దీపిక, డిబిసిఎస్ డాక్టర్ అర్పిత, డాక్టర్ శిరీష ,డాక్టర్ లోకేష్, డాక్టర్ అనిల్, తదితర డాక్టర్లు, స్వచ్ఛంద సేవా సంస్థ సిబ్బంది, అపోలో విద్యార్థులు, ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

## నిజాలను నిర్భయంగా చెప్పే వారే విలేకరులు




**పలమనేరు మేజర్ న్యూస్ :** గంగవరం మండలంలోని సాయి బాలాజీ టవర్స్ నందు ఆదివారం ఏపి ఎమ్ఎఫ్ మీడియా ఫెడరేషన్ సమావేశం ఫౌండర్ దిలీబాబు, బాలాజీ అధ్యక్షతన సమావేశం జరిగింది. మొదట జ్యోతి ప్రజ్వలన చేసిసమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా చిత్తూరు జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ చైతన్య ఆది కేశవులు, బిజెపి నాయకులు చిట్టిబాబు, జనసేన పార్టీ నాయకులు డాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆదికేశవులు మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా చెప్పే వారే విలేకరులన్నారు. ప్రజలకు సమాచారాన్నిఎప్పటికప్పుడు పత్రికల ద్వారా తెలుపుతారన్నారు. విలేకరుల సమస్యలను కూడా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. అనంతరం ఏపీ ఎమ్ ఎఫ్ ఫౌండర్ ఢిల్లీ బాబు మాట్లాడుతూ మీడియా ఫెడరేషన్ సమావేశా లు ఆయా జిల్లాలలో నిర్వహిస్తున్నామన్నారు. విలేకర్ల సమస్యలు ప్రధానంగాఇంటి పట్టాలు, ఇన్సూరెన్స్, విలేకరులపై దాడులను అరికట్టాలన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నో ఇబ్బందులు విలేకరులు ఎదుర్కొన్నారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో సీనియర్ జర్నలిస్టులను ఆహ్వానించి సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథిసమావేశం నిర్వహించారన్నారు. గతంలో విలేకరులకు అక్రిడేషన్లు మంజూరు చేసేవారు కారన్నారు. ఈ ప్రభుత్వంలోఅర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులుఅందిస్తామన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ ఏపీ విడిపోయిన తర్వాత సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎక్కడైనా ప్రమాదంలో జర్నలిస్టు మరణిస్తే వారి కుటుంబానికి 10 లక్షలు అందించేవారు. ఆ ప్రతిపాదనను ఇన్సూరెన్స్ 15 లక్షల నుండి 20 లక్షలకు పెంచాలని ఈ విషయాన్ని డైరెక్టర్ ఇమామ్ శుక్ల సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. అనంతరంజనసేన పార్టీ నాయకులుడాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విలేకరులు నిరంతరం ప్రజల కోసం కృషి చేస్తుంటారన్నారు. ఏదైనా సమస్యఉంటేదానినిప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తారన్నారు. తాను విలేకరులకుఅండగా ఉంటానన్నారు. తాను త్వరలోనే పవన్ కళ్యాణ్ సమక్షంలో చేరుతానన్నారు. అనంతరం మాజీ డివైఇవో బిజెపి నాయకులు చిట్టిబాబు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు ఒక్కరోజు సెలవు ఉంటుంది కానీ విలేకరులకు సెలవు అనే మాట ఉండదన్నారు. వారి కుటుంబీకులకుఏదైనా సమస్య ఉంటే పట్టించుకోరు. అలాంటి విలేకరులకు ప్రభుత్వం అలవెన్స్ ఇవ్వడం లేదన్నారు. అనంతరం పోలీసు రామ్మూర్తి మాట్లాడుతూ ఎక్క డైనా ప్రమాదాలు జరిగిన వెంటనే విలేకరులు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికి కృషి చేస్తారన్నారు. అనంతరం చల్ల బోను శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రధానంగా విలేకరుల సమస్యలు పరిష్కరించడానికికృషి చేస్తానన్నారు. అనంతరంటిడిపి నాయకుడు పగడాల ప్రవీణ్‌కు మెమెంటో అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎమ్ఎఫ్ మీడియా కన్వీనర్ బాలాజీ, సోమశేఖర్ నాయుడు, ఎల్ సుబ్రహ్మణ్యం, రెడ్డిప్రసాద్, మోహన్, అనిల్ యాదవ్, వెంకటేష్, అలియాస్ వెంకీ, వినాయకం పాల్గొన్నారు.

## శాంతిపురంలో లయన్స్ క్లబ్ ఏర్పాటు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండలంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సేవా సంస్థ లయన్స్ క్లబ్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్లబ్ ఏర్పాటునకు కుప్పం లయన్స్ క్లబ్ ఆఫ్ వారియర్స్ వారు సహకరించినట్లు అంతర్జాతీయ లయన్స్ క్లబ్ వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుప్పం ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మరమ్మత్ ఐఏఎస్ వారు పాల్గొన్నారు. అంతర్జాతీయ లయన్స్ క్లబ్ తరపున డిస్టిక్ గవర్నర్ లయన్ చంద్ర హెచ్ రెడ్డి, మొదటి వైస్ డిస్టిక్ గవర్నర్ లయన్ అశ్వత్ నారాయణ, రెండవ వైస్ డిస్టిక్ గవర్నర్ ప్రొఫెసర్ లయన్ ప్రతాప్ యాదవ్ పాల్గొన్నారు. శాంతిపురంలో ఏర్పాటైన లయన్స్ క్లబ్ కు మొట్టమొదటి ప్రెసిడెంట్గా లయన్ ఉదయ్, సెక్రటరీ బాబు, ట్రెషరర్ రవి ప్రసాద్‌ను ఎన్నుకున్నట్లు క్లబ్ సభ్యులు తెలుపుతూ లయన్స్ క్లబ్ తరపున ప్రతి ఒక్క పేదవారికి కూడా సేవ చేస్తూ ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని క్లబ్ సభ్యులందరూ కూడా ప్రమాణం చేస్తూ లయన్స్ క్లబ్‌ను సేవా కార్యక్రమాలతో శాంతిపురం ప్రాంతంలో మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐఏఎస్ వికాస్ మరమత్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన లయన్స్ క్లబ్ మన కుప్పం ప్రాంతంలో ఉన్న దానిద్వారా ఎంతోమంది కుప్పం ప్రాంత ప్రజలకు సేవలు అందడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నూతన లయన్స్ క్లబ్ సభ్యులకు పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ కె . భక్తవత్సలా రెడ్డి క్లబ్ యొక్క నియమాలను తెలుపుతూ వారితో ప్రతిజ్ఞ చేయించి ప్రతి ఒక్కరికి బ్యాడ్జీలను అందించారు. ఈ కార్యక్రమంలో కుప్పం లయన్స్ క్లబ్ అడ్వైజర్ డా. ఎ. మహేష్, లయన్ డా. సురేష్, లయన్ సుధా ఎం ఎన్ రెడ్డి డిసిఎస్, రీజన్ చైర్పర్సన్ గోపికృష్ణ, జోన్ చైర్పర్సన్ లయన్.ఎన్. ఆర్.లోకేష్, కుప్పం లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ డా. సునీల్ రాజ్, పి.ఎస్. చరణ్, సత్తేంద్ర శేఖర్, పీ.జీ.సెల్వం, సెంథిల్, లెనిన్, నితిన్, డా రమేష్ , డా .కృష్ణమూర్తి,కుప్పం లియో లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





# కల్పవృక్ష వాహన సేవలో ఆధ్యాత్మిక పుస్తకాల ఆవిష్కరణ



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పద్మావతి అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా నాలుగవ రోజైన ఆదివారం ఉదయం జరిగిన కల్పవృక్ష వాహన సేవలో నాలుగు ఆధ్యాత్మిక పుస్తకాలను టీటీడీ ఈఓ జె.శ్యామల రావు ఆవిష్కరించారు. రామాయణ భారతాలకు ఇతిహాసాలని పేరు. రామాయణ రచయిత వాల్మీకి. భారత గ్రంథకర్త వ్యాసుడు. ఈఇరువురు తమ కాలంనాటి రాజుల చరిత్రలను, తాము దర్శించిన వారి స్వభావాలను యథాతథంగా వర్ణించిన వారే. వీరి జీవితం, బోధన, అనువర్తనం అన్నీ ఇతరులకు ఆదర్శప్రాయం. ఇందులో మహర్షులతోపాటు, రాజర్షులు,దేవర్షులు కూడా ఉన్నారు. వీరందరు తమ పరిధిలో రాజులకు, రాజ పరివారాలకు అలాగే సమాజంలోని వారికి ధార్మిక సందేశాలు అందించినవారే. ఇలాంటి ఇతిహాసాలలోని మహర్షుల ధార్మిక ప్రబోధాంశాలను సేకరించి గ్రంథంగా తీర్చిదిద్దినారు. భృగుమహర్షి చర్యవల్ల మహాలక్ష్మీదేవి అలిగి వెళ్ళిపోవడంతో శ్రీమహావిష్ణువు శ్రీవైకుంఠాన్ని వీడి శేషాచల పర్వతాన్ని చేరాడు. క్షేత్రాధిపతి అయిన శ్వేతవరాహస్వామి సహకారంతో వేంకటాచలంపై నివాసాన్ని ఏర్పరచుకున్నాడు. ఆకాశరాజ పుత్రిక అయిన పద్మావతిని వివాహమాడి భక్తులనను గ్రహిస్తూ వేంకటాచలంపై శ్రీనివాసుడు శ్రీ వేంకటేశ్వరునిగా, అర్చావతారమూర్తిగా కలియుగ ప్రత్యక్షదైవమై వెలిశాడు. ఈ వృత్తాంతాన్ని వేంకటాచల మాహాత్మ్యం పేరుతో 12 పురాణాల్లో వివరించారు. ఈ పురాణాల్లోని వేంకటాచల మాహాత్మ్య కథాసారాన్ని సరళమైన వచనంలో టీటీడీ తెలుగులో ఇదివరకే ముద్రించింది. ఈ వేంకటాచల మాహాత్మ్యం కేవలం తెలుగువారికే పరిమితం కాకూడదని హిందీ, ఇంగ్లీషు, కన్నడ భాషల్లో కూడా అనువదింపజేసి ముద్రిస్తున్నది. తిరుమల శ్రీవేంకటేశ్వరా స్వామివారిని తన సంకీర్తనలతో అర్చించి తరించిన మహాకవయిత్రి తరిగొండ వెంగమాంబ. వివిధ ప్రక్రియలలో అష్టాదశ గ్రంథాలను రచించిన తరిగొండ వెంగమాంబ శ్రీనివాసుని తన భర్తగా భావించుకున్న పరమ సాధ్వీశిరోమణి. ఈమె పేరునే ప్రతిరోజు శ్రీనివాసుని ఏకాంతసేవలో ముత్యాలహారతి సమర్పించబడుతుంది. ఇంతటి మహనీయురాలైన తరిగొండవెంగమాంబ జీవిత చరిత్రను సమస్త భక్తజనావళికి తెలియజేసే ఉద్దేశంతో టీటీడీ తెలుగులో ఇదివరకే వెలువడిన ఈ గ్రంథాన్ని హిందీ, ఇంగ్లీషు భాషలలో అనువదింపజేసి ముద్రిస్తున్నది. హనుమంతుడు ఎంతటి మహాబలపరాక్రమ సంపన్నుడో అంతటి బుద్ధిమతాంవరిష్ఠుడు కూడా అటువంటి మహనీయుడైన హనుమంతుని జీవితచరిత్రను ఆంధ్రవాల్మీకిగా ఖ్యాతిగాంచిన వావిలికొలను సుబ్బారావు రచించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్, ప్రచురణల విభాగం ప్రత్యేకాధికారి డా.ఆకెళ్ల విభీషణ శర్మ, ఉపసంపాదకులు డా. నరసింహాచార్య, రచయితలు పాల్గొన్నారు.

# సూళ్లూరుపేటలో ప్రజాసమస్యల పరిష్కార వేదికకు కలెక్టర్ హాజరు

**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలోని సత్యసాయి కళ్యాణ మండపంలో సోమవారం నాళ్లూరుపేట డివిజన్ అధికారి కిరణ్మయి ఆధ్వర్యంలో జరిగే ప్రజా సమస్యలు పరస్కార వేదికలో తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ 'ఎస్' వెంకటేశ్వర్, పాల్గొననున్నారు.



ఈ యొక్క ప్రజా సమస్యల పరిష్కారం వేదిక కార్యక్రమాన్ని సూళ్లూరుపేట నియోజిక వర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ , తెలియచేశారు. ఈ కార్యక్రమానికి డివిజన్ పరిధిలోని డివిజనల్ అధికారులు తప్పకుండా హాజరు కావాలని జిల్లాలోని పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

# జనం మెచ్చిన లీడర్ యువ నాయకుడు నెలవల రాజేష్



(మొదటిపేజీ తరువాయి)

పేరు పొందారు. మరో వైపు సులూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు అండగా ఉంటూ వాళ్ళ కష్ట సుఖాలలో పాలుపంచుకుంటూ ఆపదలో ఉన్న వాళ్ళని అక్కున చేర్చుకుంటూ వారికి సేవలు అందిస్తున్నారు. రాజకీయ అరంగేట్రం ఆయనకు సేవ చేయడమే లక్ష్యంగా పెట్టుకొని ప్రధానంగా యువతను జిల్లా వ్యాప్తంగా చైతన్యం చేసే దిశగా ప్రత్యేక కార్యచరణ రూపొందించుకున్నారు. ఇటీవలే జరిగిన ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం తన సోదరీమణి ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ గెలుపులో క్రియాశీలకంగా కీలకంగా వ్యవహరించారు. సూళ్లూరుపేట నియోజక వర్గంలో పాటు జిల్లా నలుమూలలా ఆయన యువతపై ప్రత్యేక నిఘా ఉంచి అన్నీ తానై నేనున్నాను అన్న భావనను కలిగిస్తూ ముందుకు నడుస్తున్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న యువతను పార్టీలకు అతీతంగా ఆకర్షిస్తున్న ఏకైక నాయకుడుగా యువతకు మేలు చేయాలని అంకిత భావంతో అడుగు ముందుకేస్తున్నారు. నెలవల రాజేష్ భావితరాలకు బంగారు భవిష్యత్తు నిచ్చే పార్టీ సిద్ధాంతాలను యువతలో నింపుతున్నారు. తన చిన్ననాటి అనుభవాలు రాజకీయ అనుభవాన్ని క్రోడీకరించి ప్రణాళికాబద్ధంగా సూళ్లూరుపేట నియోజకవర్గం లోని యువతకు అన్ని రంగాల్లో ప్రోత్సాహాన్ని అందించే దిశగా కార్యాచరణను అమలు చేస్తున్నారు ఆయన. యువ నాయకుడిగా సులూరుపేట నియోజకవర్గం ఆయన పేరు.. ఆయన సేవ తెలియని వారు ఉండరు. ఎవరికి కష్టం వచ్చినా యువ కిశోరం నెలవల రాజేష్ వైపు ఆశగా ఎదురు చూస్తారు జనం.. మా కోసం మా నాయకుడు ఉన్నాడు.. అనే ధైర్యంతో యువత ఆయనకు అనుకూలంగా ఆయన మార్గ నిర్దేశంలో కదం తొక్కుతున్నారు. నేటి యువత భావితరాలకు ప్రధాన రాజకీయ వనరుగా మార్చేందుకు ఆయన క్రియాశీలమైన రాజకీయ విశ్లేషణ అంశాలను యువతకు అవగాహన కల్పిస్తున్నారు. రాష్ట్ర జిల్లా రాజకీయాల్లో యువత పాత్ర ఎంతటి ప్రభావం చూపుతోందో యువతకు తెలియజేస్తున్నారు.

తాను యువకుడిగా రాజకీయ ఆరంగేట్రం చేసిన తర్వాత రాజకీయాల్లోని లోటు యువత రాజకీయాల్లోకి పోవడం, రాజకీయాల పట్ల ఆసక్తి లేకపోవడం అను ప్రధాన అంశాలపై దృష్టి కేంద్రీకరించారు. మరోవైపు పార్టీని నమ్మి పార్టీ కోసం కష్టపడిన నాయకులు కార్యకర్తలసమస్యల పరిష్కారం దిశగా సులూరుపేట నియోజకవర్గ సామాజిక సేవలో కూడా ఆయన ముందున్నారు. అవును. రాజకీయ వారసులంతా చాలా వరకు హంగు ఆర్భాటాలను చూపిస్తుంటారు. తమకు ఉపయోగం ఉంటేనే ముందుకు అడుగు వేస్తారు.. కాని మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం తనయుడు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్న తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నెలవల రాజేష్ అలాంటి విషయాలకు పూర్తిగా వ్యతిరేకంగా ఉంటారు. తనను నమ్మి వస్తే ఎలాంటి సమస్య అయినా పరిష్కారం అయ్యే వరకు కొండంత అండగా ఉంటారు. వేసుకునే దుస్తుల నుండి మాట్లాడే ప్రతి మాట వరకు సింపుల్గా ఉండటం ఆయన. మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం తనయుడు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్న తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నెలవల రాజేష్ వారసుడిగా నేటి తరం నాయకుడిగా గుర్తింపును అనతి కాలంలోనే సంపాదించుకున్నారు. చిన్నా.. పెద్దా తేడా లేదు.. అన్నా.. అని పిలిస్తే నేనున్నా అంటూ పలికే నాయకుడు నెలవల రాజేష్. రాబోయే తరాలకు తాను ఒక్కడినే యువ నాయకుడిగా కాకుండా నేటి యువతను విద్యా వైద్యం పారిశ్రామిక రంగాల్లోనే కాకుండా ప్రధానమైన చట్టాలను చేసే క్రియాశీల రాజకీయాల్లోకి యువతను ప్రోత్సహించడం లక్ష్యంగా వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. మొత్తంగా యువ యువ నాయకులు నెలవల రాజేష్ తెలుగుదేశం పార్టీ వికాసానికి యువ కిశోరం యువ శక్తిని కూడా కదుతోంది..

# కపిలేశ్వరాలయంలో ఘనంగా ముగిసిన హోమ మహోత్సవాలు



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:**

తిరుపతిలో ఉన్న కపిలేశ్వరస్వామివారి ఆలయం లో కార్తీక మాసం సందర్భంగా నెల రోజుల పాటు నిర్వహించిన హోమ మహోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఉదయం శ్రీ చండికేశ్వరస్వామివారి హోమం జరిగింది. అనంతరం మహాపూర్ణాహుతి, కలశ ఉద్వాసన, మహాశాంతి అభిషేకం, కలశాభిషేకం, త్రిశూలస్నానం, అంకుర విసర్జన నిర్వహించారు. సాయంత్రం లక్షదీపారాధన, పంచమూర్తులైన శ్రీ విఘ్నేశ్వరస్వామి, శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్యాస్వామి, కపిలేశ్వర స్వామి, కామాక్షి అమ్మవారు, శ్రీచండికేశ్వరస్వామి వారికి ఆరాధన చేపట్టారు. ఆ తరువాత పంచమూర్తులు పుర వీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఇతర అధికారులు, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.








## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**చంద్రగిరి నియోజకవర్గం :**
1.చంద్రగిరి, 2.పాకాల, 3.చిన్న గొట్టికల్లు, 4.ఎర్రవారి పాలెం

**వెంకటగిరి నియోజకవర్గం :**
1. బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116


ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232




## వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా ర్యాలీ

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రి నందు గ్రామంలో డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ డే అవగాహన సదస్సు. ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎయిడ్స్ గురించి తెలుసుకుందాం ఆరోగ్యంగా జీవిద్దాం, హెచ్ ఐవి పరీక్షా చేయించుకోండి ఆరోగ్య కరంగా జీవించండి అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబర్ 1వ తేదీన నిర్వహించడం జరుగుతుంది. ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం, ఎయిడ్స్ వ్యాధి సోకకుండా జాగ్రత్తలు తీసుకోవడం. హెచ్ఐవితో ఎక్కువ కాలం జీవించే ప్రజల సంఖ్య వారి ఆరోగ్యం సామాజిక అవసరాలు గురించి హెచ్ఐవి నివారణ. చికిత్స గురించి సాధారణ ప్రజలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే మాల మహానాడు ధ్యేయం

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం మాల మహానాడు కృషి చేస్తుందని మాల మహానాడు పెద్దపంజాణి మండల అధ్యక్షుడు టిఎం మంజునాథ తెలిపారు.అనాదిగా మండల సంఘ ఆధ్వర్యంలో వివిధ భూసమస్యల పై పలు ప్రజా సంఘాలతో కలిసి చర్చించి భూ సమస్యలను పరిష్కరించేందుకు కమిటీ కృషి చేస్తుందన్నారు. ఇటీవల కాలంలో కొంతమంది సామాజిక మాంద్యంలో పెద్దపంజాణి మాల మహానాడు ఎస్సీ, ఎస్టీ మానటరింగ్ కమిటీ సభ్యుల పైన తప్పుడు తప్పుడు పోస్టులు పెడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. గత 15 సంవత్సరాలుగా మండలంలోని దళితులు, ఎస్సీ ఎస్టీల అభ్యున్నతి కోసం మాల మహానాడు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ, ఎన్నో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పలు ప్రజాహిత కార్యక్రమాలు చేశామని ఇదివరకు ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ అధికారుల దృష్టికి తెచ్చి సమస్యలను పరిష్కరించి సమన్యాయం చేశామన్నారు.

## రక్తదానం చేద్దాం ప్రాణాలను కాపాడుదాం యువతరం సేవా సమితి




**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** పట్టణం యువతరం సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. వాన సైతం లెక్కచేయకుండా రక్తదాతలు సుమారు100 మంది రక్తదానం చేశారు. అనంతరం రక్తదాతలకు సర్టిఫికెట్లు, షీల్డ్‌లు అందించారు. ఈ సందర్భంగా యువతరం సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ తిరుపతి రుయా హాస్పిటల్ లో రక్త నిధిలో అందుబాటులో రక్తం తక్కువ అవడంతో రక్తం కావాల్సిన గర్భిణీ స్త్రీలు. చిన్న పిల్లలు మొదలైన వాళ్ళు నానా ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేయడంతో శ్రీకాళహస్తి పట్టణంలో రక్తదానం శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అధిక సంఖ్యలో విచ్చేసి రక్తదానం చేయడానికి ముందుకు రావడం చాలా ఆనందంగా ఉందని రక్తదానం చేయడం వల్ల ప్రాణాల్ని కాపాడిన వాళ్ళు అవుతామని కావున ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువతరం సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## వైష్ణవీ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని పుదిపట్లలో స్వయంభుగా వెలసిన వైష్ణవీ దేవి ఆలయంలో ఆదివారం అమావాస్య సందర్భంగా ప్రధాన అర్చకురాలు శ్రావణీ అమ్మవారిని ప్రత్యేకముగా అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం లోని పరిసర ప్రాంతాలనుండి అమ్మవారిదర్శనార్థం భక్తులు అధికసంఖ్యలో రావడం జరిగింది.వచ్చిన భక్తులకు అర్చన,ప్రత్యేక దర్శనాలు చేయించి, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో ఆలయం ధర్మకర్త వినోద్ కుమార్ రెడ్డి,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓసురయ్యకు శ్రద్ధాంజలి - బొజ్జల బృందమ్మ

**తొట్టంబేడు మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండలం శివనాథపాలెం పంచాయతీ మాజీ సర్పంచ్ ఓసూరయ్య సతీమణి స్వర్గస్తులయ్యారు. వారి భౌతిక కాయనికి నివాళులార్పించి వారి కుటుంబ సభ్యులను బొజ్జల బృందమ్మ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.








# తిరుపతి నుండి ముంబైకి నేరుగా ఇండిగో విమాన సర్వీసులు ప్రారంభం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** ఇండిగో ఎయిర్‌లైన్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర పౌరవిమాన యాన శాఖామాత్యులు రామ్మోహన్ నాయుడు కృషి, నాయకత్వంలో తిరుపతి నుండి ముంబైకి నేరుగా విమాన సర్వీసులను ప్రారంభించిందని తిరుపతి విమానాశ్రయ డైరెక్టర్ శ్రీనివాస రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి విమానాశ్రయ డైరెక్టర్ మాట్లాడుతూ ఆదివారం నుంచి తిరుపతిలో ప్రారంభించిన నేరుగా వెళ్ళే తిరుపతి – ముంబయి ఇండిగో విమాన సదుపాయంతో తిరుపతి విమానయాన రంగానికి కొత్త అధ్యాయాన్ని తెరచిందని అన్నారు. ఫ్లైట్ నంబర్ 6ఈ 532 ముంబై నుండి తిరు పతికి విమానం ఉదయం 05:30 గంటలకు బయలుదేరి, 07:15 గంటలకు తిరుపతికి చేరుకుంటుందనీ, ఫ్లైట్ నంబర్ 6ఈ533 తిరుపతి నుండి ముంబయికి విమానం ఉదయం 07:45 గంటలకు బయలుదేరి 9.25 గం.లకు ముంబయికి చేరుకుంటుందని అన్నారు. ఈ విమాన సర్వీసు వారానికి ఏడు రోజులు అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ నేరుగా విమాన సదుపాయం ప్రారంభంతో, తిరుపతి మరో మెట్రో నగరంతో విజయవంతంగా అనుసంధానమైందని, ఇది తిరుపతి విమానయాన రంగంలో ప్రగతిని సూచిస్తుందని అన్నారు.ఈ సదవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో విమానాశ్రయ సిఎస్ఓ రాజేంద్ర ప్రసాద్, విమానాశ్రయ అధికారులు, సిబ్బంది ఇండిగో ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్న మహిళ ప్రాణాలను కాపాడిన పోలీసులు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** పోలీస్ కమాండ్ కంట్రోల్ కి ఫోన్ చేసి తన భార్య నాతో గొడవపడి గొడవపడి వినుకొండ నుండి తిరుపతి వచ్చేసినట్లు, సోమవారం మధ్యాహ్నం 2:40 నిముషాల ప్రాంతం లో విష్ణునివాసం , తిరుపతి నుండి నాకు కాల్ చేసి, తను రైల్వేస్టేషన్ కి వెళ్లి ఆత్మహత్యా చేసుకుంటానని చెప్పి కాల్ కట్ చేసిందని సమాచారం తెలిపి ప్రాణాలు కాపాడాలని కోరాడు, వేంటనే జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మహిళ ఫోటోలు, ఆధారాలను సేకరించి విష్ణునివాసం , రైల్వే స్టేషన్ పరిసరప్రాంతాలో ఫోటో ఆధారంగా హుటాహుటీన క్షుణ్ణంగా వెతకాలని మహిళా రక్షక్/ బ్లూకోట్ పోలీసులకు సమాచారం ఇచ్చారు.కమాడ్ కంట్రోల్ సమాచారం పై మహిళా రక్షక్/బ్లూకో ట్స్ సిబ్బంది హుటాహుటిన విష్ణు నివాసం, రైల్వే స్టేషన్ ప్లాట్ ఫామ్ లో పై అణువణువు క్షుణ్ణంగా వెతుకుతూ ఉండగా రైల్వే స్టేషన్ చివర ప్లాట్ఫామ్ ట్రాక్ వద్ద మహిళలను కనుగొన్నారు, మహిళకు ఆహార పానీయాలు అందించి, కౌన్సిలింగ్ ఇచ్చి వారి కుటుంబ సభ్యులకు సమాచారం తెలిపారు.కమెండ్ కంట్రోల్ సిబ్బంది ఎక్కడ కూడా అలసత్వం ప్రదర్శించకుండా వెంట వెంటనే సమాచారాలు సేకరించి, ఆ సమాచారాన్ని మహిళా రక్షక్/బ్లుకోట్స్ సిబ్బందికి చెరవేసి సతర్వ చర్యలు తీసుకోవడం వల్ల మహిళ ప్రాణాలు కాపాడడం అనేది స్పష్టంగా కనిపిస్తుంది. ప్రస్తుతం పోలీసుల సంరక్షణలో ఉన్నారు. సకాలంలో స్పందించి మహిళ ప్రాణాలను కాపాడిన పోలీసులను జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఐపిఎస్ అభినందించారు, ఇలా తక్షణ స్పందన వల్ల పోలీసులకు మంచి పేరు వస్తుందని ఏ సమస్య అయినా వేంటనే స్పందన ఉంటే ప్రాణ నష్టమే కాదు, శాంతి భద్రతల పరిరక్షణలో ఏదైనా సాధ్యమే అని ఆయన అన్నారు. ఈ సృష్టిలో సమస్య లేని జీవి అంటూ ఎవరూ లేరని చిన్నచిన్న మనస్పర్ధలకు, గొడవలకు, అందమైన భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని సహనముతో ఆలోచిస్తే ఏ సమస్య అయినా పరిష్కరించుకొ వచ్చునని కావున ఆవేశపడి తొందరపాటుతో ఏ నిర్ణయం కూడా తీసుకోకూడదని విజ్ఞప్తి చేశారు.

## తుఫాను కారణంగా వరి పంట నేలమట్టం



**పలమనేరు మేజర్ న్యూస్ :** రూరల్ మండలంలోని మొసలి మడుగు గ్రామ సమీపంలో బండమీద ఇండ్లు గ్రామానికి చెందిన బాలాజి నాయుడు అనే రైతుకు చెందిన 1.40 ఒక ఎకరం యాబై సెంట్లు కోత దశలో ఉన్న వరి పంటలు తుఫాను కారణంగా నేలమట్టమయ్యాయి. అదేవిధంగా మొసలి మడుగు గ్రామానికి చెందిన సుబ్రమణ్యం నాయుడు అనే రైతుకు చెందిన 40సెంట్లు కోత దశలో ఉన్న వరిపంట నేలమంటమైంది. గ్రామంలో ఇప్పటికే 75 శాతం వారి పంటలు ముందు జాగ్రత్తలతో కొందరు కోతల ముగించారు. 25 శాతం మంది కోత సమయంలో తుఫాను కారణంగా పొలాల్లోనే ఈదురుగాలులకు చేతికొచ్చిన వారి పంటలు నేలవాలి మొలకెత్తే విదంగా ఉంది.ఇలాంటి సమయంలో శనివారం రాత్రి 10 గంటల ప్రాంతంలో ఒక పెద్ద ఏనుగు రెండు పిల్ల ఏనుగులు వచ్చి చెరువు కింద ఉన్న బాలాజీ నాయుడు అనే రైతుకు చెందిన కోత దశలో ఉన్న 1.50 ఎకరాల వరిపంటను తిని తొక్కి నష్టపరిచాయి. రాత్రి వర్షానికి పొలాల వద్దకు వెళ్ళలేక పోయారు. ఆ సమయంలో వచ్చి ధ్వంసం చేసి నష్టపరిచాయి. మామూలుగా అప్పుడప్పుడు ఒంటరి ఏనుగు వచ్చి పోతుండేది. రాత్రి పిల్లల ఏనుగు వచ్చి నష్టపరిచాయి. బాలాజీ నాయుడు అనే రైతుకు చెందిన ఒక ఎకరా యాబై సెంట్లు కోత దశలో ఉన్న వరి పంటనేలకొరిగింది. ఈ తూఫాను కారణంగా కొంత నష్టపోతే మరికొంత ఏనుగులు వీటికి తోడు అడవి పందుల బెడదలతో వేసిన పంటలు చేతికందక రైతులు సతమతమౌతున్నారు. ఏది ఏమైనాప్పటికీ ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**పలమనేరు మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూజలు నిర్వహించిన అనంతరం పి జే సి కళ్యాణ మండపంలో ఆదివారం వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైట్ ఫీల్డ్ బెంగుళూరు వారి ఆధ్వర్యంలోఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. క్యాన్సర్,గుండె,బిపి షుగర్,గ్యాస్ట్రో, న్యూరాలజీ, వ్యాధులతో బాధపడుతున్న వారుఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందులో 176 మందివైద్య పరీక్షలు నిర్వహించుకోగా25 మందిని రెఫర్ చేయడం జరిగిందన్నారు. కార్డాలజీ 3, ఆర్తో4, కిడ్నీ1, ఆప్తమల జి 13 కంటి పరీక్షలు4, మొత్తం 25 మంది నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఆర్గనైజింగ్ చేసిన పి.ఎన్ లోకేశ్వర వి.ఐ.ఎం.ఎస్, ఎం.హెచ్.సికోఆర్డినేటర్ చిత్తూరు, వచ్చినవారికి టిఫన్ భోజనాన్ని బాస్ అధ్యక్షులు రూపేష్ అన్ని వసతులు కల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలోడీకేచైతన్య, లలితాంబిక, ఎక్స్ డి సి సి సుధాకర్, పి జె సి బాబు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు జయశంకర్,సోమశేఖర్నాయుడు, డాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్, చెంచు రెడ్డి, గాజుల చంద్ర, కోటి, పుష్పాల వెంకటేశ్వర్లు, లక్ష్మీపతి, శ్రీధర్, ఆర్టీసీ సుబ్రహ్మణ్యం,సుబ్బ నాగయ్య,ధన శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

